





# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక








హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 152, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, ఆదివారం - 07- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఈ 'పుష్పరాజ్' పైనే పవన్ దృష్టి!

- స్మగ్లింగ్ చేసేవారిని పట్టుకోవాలని పవన్ కళ్యాణ్ తాజాగా ఆదేశాలు జారీ చేశారు.
- 100 కోట్ల ఆస్తులు సీజ్ ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఇప్పటి వరకూ నమోదు చేసిన కేసులు
- నేపాల్ కు అక్రమంగా ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారు
- ఎక్కడెక్కడ ఎర్రచందనం డంప్ లు ఉన్నాయో గుర్తించి, ఈ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ను నడిపిస్తున్న కీలక సూత్రధారులను పట్టుకోవాలి
- ఆ దిశగా అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయారు




ముఖ్యంగా రాయలసీమలో కడప, కర్నూలు జిల్లాల్లో మాత్రమే లభించే అరుదైన ఎర్రచందనం మొక్కలను నరికేసి ఆ దుంగలను విదేశాలకు స్మగ్లింగ్ చేసేవారిని పట్టుకోవాలని పవన్ కళ్యాణ్ తాజాగా ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఎర్రచందనం విదేశాలకు తరలిపోయిందనే విమర్శలు ఉన్నాయి.

అమరావతి:ముఖ్యంగా ఎర్రచందనం స్మగ్లర్ అనే ఆరోపణలున్న విజయానందరెడ్డికి చిత్తూరు అసెంబ్లీ సీటును వైసీపీ కట్టబెట్టింది. ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించి ఆయనపై పలు కేసులు ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం పవన్ కళ్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. పెద్దిరెడ్డి కుటుంబం ఎర్రచందనం అక్రమ రవాణాలో ఉందన్నారు. నేపాల్ కు అక్రమంగా ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారని విమర్శించారు. నేపాల్ లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డికి చెందిన చందనం దుంగలు పట్టుబడ్డాయని, ఈ ఫైల్ తన టేబుల్ పైనే ఉందని పవన్ ఇటీవలే

## కేంద్ర బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్




ఢిల్లీ : కేంద్ర బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ నెల 22వ తేదీ నుండి బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 23వ తేదీన లోక్ సభలో బడ్జెట్ ప్రవేశపెట్టానున్నారు. ఇప్పటికే నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని సెంట్రల్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ బడ్జెట్‌పై కసరత్తు పూర్తి చేసింది. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్‌తో మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ భేటీ అయ్యారు. కాగా, ఈ ఏడాది పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి నెలలో కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టిన ఎన్డీఏ కూటమి.. ముచ్చటగా మూడో సారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్ధమైంది.

## చాతుర్మాస దీక్షను చేపట్టనున్న పవన్ కల్యాణ్



ముగిసిన పవన్ వారాహి దీక్ష

రెండు దశాబ్దాలుగా చాతుర్మాస దీక్షను చేపడుతున్న పవన్

నాలుగు నెలల పాటు కొనసాగనున్న చాతుర్మాస దీక్ష

అమరావతి: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు దైవభక్తి చాలా ఎక్కువ. ఇటీవల ఆయన చేపట్టిన వారాహి దీక్ష ముగిసింది. 11 రోజుల పాటు ఆయన ఈ దీక్షను చేపట్టారు. సమాజ సంక్షేమం, దేశ సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ ఆయన చేపట్టిన దీక్ష... మిగతా..2లో

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. కొండచరియలు విరిగిపడి ఇద్దరు తెలుగు యాత్రికుల మృతి!



ఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుండపోత వర్షాలకు పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడు తున్నాయి. తాజాగా చమోలీ జిల్లాలో కొండ చరియలు విరి గిపడిన ఘట నలో హైదరా బాద్‌కు చెందిన ఇద్దరు యా త్రికులు మృత్యు వాత పడ్డారు. మృ తులను నిర్మల్ షాహీ (36), సత్య నా రాయణ (50) గా అక్కడి మిగతా..2లో

## మధ్యప్రదేశ్ అడవుల్లో వర్షంలో కూనలతో దక్షిణాఫ్రికా చీతా సందడి



కునో నేషనల్ పార్క్ లో రికార్డయిన వీడియో నెటిజన్లతో పంచుకున్న కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్

దేశంలో మొత్తం 26కు చేరిన చీతాలు, కూనల సంఖ్య

ఢిల్లీ :దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన గామినీ

## గ్రూప్-2 పరీక్ష వాయిదా! నిరుద్యోగుల ఆందోళనతో నిర్ణయం?




హైదరాబాద్ : తెలంగాణలో గ్రూప్-2 ఎగ్జామ్ వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేడు దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు టీజీపీఎస్సీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. షెడ్యూల్ ప్రకారం జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు, ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని మిగతా..2లో

## మరోసారి చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చిన జగన్



దాడుల సంస్కృతిని చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారన్న జగన్

రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపాటు

హామీల అమలుపై దృష్టి సారించాలని హితవు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ సీఎం జగన్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## అటు షర్మిల.. ఇటు జగన్.. పోటాపోటీగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు..



వైఎస్ జయంతి వేడుకల ద్వారా పార్టీ శ్రేణుల్లో తిరిగి ఉత్తేజం నింపే ప్రయత్నం చేస్తోంది

వైఎస్ఆర్..తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారు

ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు

మరి ఈ పోటాపోటీ వేడుకలు చూసి.. వైఎస్ ఆత్మ సంతోషిస్తుందా?

అమరావతి: ఏపీలో ఎన్నికలు ముగిసినా..రాజన్న బిడ్డల మధ్య పోరుమాత్రం ఆగడం లేదు. వైఎస్ఆర్ వారసత్వంపై.. ప్రస్తుతం అన్నా చెల్లెల్ల మధ్య రాజకీయ రచ్చ మొదలైంది. ఈ నెల 8న వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నాయి ఇరు పార్టీలు. ఇప్పటి వరకు అటు షర్మిల.. ఇటు జగన్.. ఎవరికి వారు ఇడుపుల పాయ వెళ్లి..వైఎస్‌కు నివాళి అర్పించేవారు. కానీ ఇప్పుడు తొలిసారి వైఎస్ జయంతిని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు..షర్మిల. మరోవైపు ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసీపీ సైతం..ఈ విషయంలో తగ్గేదేలేదంటోంది. జులై 8.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్

## కల్తీ సారా తాగి చనిపోతే రూ.10 లక్షల పరిహారమా? వాళ్లు స్వాతంత్ర్య సమరయోధులా..?



- ప్రజల కోసమో, సమాజ హితం కోసమో వారు చనిపోలేదన్న పిటిషన్ దారుడు
- ఈ విషయంలో ప్రభుత్వాన్ని గైడ్ చేయాలంటూ విజ్ఞప్తి
- కళ్లకురిచిలో కల్తీ సారా తాగి ఇటీవల 65 మంది మృతి

ఢిల్లీ : తమిళనాడులోని కళ్లకురిచిలో ఇటీవల కల్తీసారా తాగి 65 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనపై మిగతా..2లో

## గోల్కొండ బోనాల జాతర నేడే తొలి బోనం.. పూర్తయిన మెట్ల పూజ




ఆదివారం నుంచి నెల రోజుల పాటు జరగనున్న జాతర

అన్ని ఏర్పాట్లు చేశామంటున్న అధికారులు

సిటీలో ముస్తాబైన అమ్మవారి ఆలయాలు

హైదరాబాద్ : గోల్కొండ బోనాల జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. కోటలోని అమ్మవారికి

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావు నియామకం




కేబినెట్ హోదాతో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా నియామకం

ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కేశవరావు

# జగనన్న మెగా లేఅవుట్‌లో అక్రమాలపై విచారణ



జగన్‌కు బిగ్ షాక్: పులివెందుల నుంచి గేమ్ మ్మొదలు పెట్టిన చంద్రబాబు...రంగంలోకి సీఐడీ

- ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినవారిపై క్రిమినల్ కేసులు పెట్టి విచారణ జరపాలి
- జగనన్న లేఅవుట్‌లో మొత్తం 8,400 ఇళ్లకు లబ్దిదారులను ఎంపిక చేసి 6,990 ఇళ్లకు పనులు అప్పగించారు
- అనేక శాఖల్లో గతంలో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసేందుకు అధికారులు రంగంలోకి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన సంగతి తెలిసిందే. కూటమి అధికారంలోకి రావడం...చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అయిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో అక్రమాలపై ఫోకస్ పెడుతున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే అనేక శాఖల్లో గతంలో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసేందుకు అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

## చాతుర్మాస దీక్షను చేపట్టనున్న పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

ఇటీవల ఆయన చేపట్టిన వారాహి దీక్ష ముగిసింది. 11 రోజుల పాటు ఆయన ఈ దీక్షను చేపట్టారు. సమాజ సంక్షేమం, దేశ సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ ఆయన చేపట్టిన దీక్ష... వారాహి అమ్మవారి ఆరాధన, కలశోద్వాసన క్రతువుతో ముగిసింది. దీక్ష ముగింపు సందర్భంగా అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏక హారతి, నక్షత్ర హారతులను అమ్మవారికి సమర్పించారు. వేద పండితులు బ్రహ్మశ్రీ సుధీర్ శర్మ, వేణుగోపాల శర్మ, హరనాథ్ శర్మ పూజా క్రతువును పూర్తి చేసి, పవన్ కు ఆశీర్వచనాలు అందజేశారు. మరోవైపు... త్వరలోనే పవన్ కల్యాణ్ చాతుర్మాస దీక్షను చేపట్టబోతున్నారు. గత రెండు దశాబ్దాలుగా ఆయన ఈ దీక్షను చేపడుతున్నారు. ఈ దీక్ష ఆషాడం, శ్రావణం, భాద్రపదం, ఆశ్వయుజ మాసాలు కలిపి... నాలుగు నెలల పాటు కొనసాగుతుంది. గృహస్తాచార రీతిలో ఈ దీక్షను పవన్ చేపట్టనున్నారు. అధికారిక కార్యకలాపాల్లో పాల్గొంటూనే... శుభ తిథుల సమయంలో దీక్షా వస్త్రాలను ఆయన ధరిస్తారు.

## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. కొండచరియలు విరిగిపడి ఇద్దరు తెలుగు యాత్రికుల మృతి!

మొదటి పేజి తరువాయి

కుండపోత వర్షాలకు పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడు తున్నాయి. తాజాగా చమోలీ జిల్లాలో కొండచరియలు విరి గిపడిన ఘటనలో హైదరా బాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికులు మృత్యు వాత పడ్డారు. మృతులను నిర్మల్ షాహీ (36), సత్య నా రాయణ (50) గా అక్కడి పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యంలో కొండచరియలు వారిపై విరిగి పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. కాగా, భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్ వ్యాప్తంగా ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. రుద్రప్రయాగ్-కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కూడా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇవాళ, రేపు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రుద్రప్రయాగ్‌లో ముందు జాగ్రత్త చర్యగా అన్ని పాఠశాలలకు శనివారం సెలవు ఇచ్చేశారు.

## మధ్యప్రదేశ్ అడవుల్లో వర్షంలో కూనలతో దక్షిణాఫ్రికా చీతా సందడి

మొదటి పేజి తరువాయి

గామినీ అనే చీతాతోపాటు దాని ఐదు కూనలు మధ్యప్రదేశ్ అడవుల్లో చిరుజల్లులను ఆస్వాదిస్తూ సందడి చేశాయి. మధ్యప్రదేశ్ లోని షియోపూర్ పరిధిలో ఉన్న కునో నేషనల్ పార్క్ లో తల్లీబిడ్డలు శుక్రవారం సరదాగా ఆడుకోవడం ఓ వీడియో కెమెరాలో రికార్డయింది. ఈ వీడియోను కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. 'ప్రకృతి తీసుకొచ్చే కాలానుగుణ మార్పుల మధ్య అవన్నీ కలిసి ఎప్పటికీ చెరిగిపోని కుటుంబ బాంధవ్యాలను అల్లుకుంటాయి' అంటూ భూపేందర్ యాదవ్ ఆ వీడియో కింద క్యాప్షన్ ను పోస్ట్ చేశారు. దక్షిణాఫ్రికాలోని స్వాలు కలహారి రిజర్వ్ ఫారెస్ట్ నుంచి గామిని అనే చీతాను కునో నేషనల్ పార్క్ కు తీసుకొచ్చారు. అది ఈ ఏడాది మార్చిన 10న ఐదు కూనలకు జన్మనిచ్చింది. దీంతో భారత్ లో పుట్టిన చీతా కూనల సంఖ్య 13కు చేరింది. అలాగే కునో నేషనల్ పార్క్ లో ఉన్న చీతాలు, వాటి కూనల సంఖ్య 26కు పెరిగింది. చీతాలు ఒత్తిడిరహిత వాతావరణంలో తిరిగేలా తోడ్పడుతున్న అటవీశాఖ సిబ్బంది, ఫీల్డ్ స్టాఫ్, వెటర్నరీ వైద్యులను కేంద్ర మంత్రి అభినందించారు. ఈ ఏడాది జనవరిలో మరో ఆఫ్రికా దేశమైన నమీబియా నుంచి కునో నేషనల్ పార్క్ కు తీసుకొచ్చిన జ్వాలా అనే చీతా నాలుగు కూనలకు జన్మనిచ్చింది. వాస్తవానికి 1952లోనే భారతదేశంలో చీతాలు అంతరించిపోయాయి. కానీ 2022లో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ చీతా పేరుతో నమీబియా నుంచి 8 చీతాలను తీసుకొచ్చింది. అలాగే దక్షిణాఫ్రికా నుంచి 2023 ఫిబ్రవరిలో 12 చీతాలను కూడా తీసుకొచ్చి ఇవే అడవుల్లో ప్రవేశపెట్టింది. అయితే నమీబియా నుంచి తెచ్చిన చీతాల్లో ఒకటి ఈ ఏడాది జనవరిలో కన్నుమూసింది. మొత్తంగా దేశంలో 2023 నుంచి ఇప్పటివరకు ఏడు పెద్ద చీతాలు, మూడు కూనలు మృత్యువాతపడ్డాయి.

## గ్రూప్-2 పరీక్ష వాయిదా! నిరుద్యోగుల ఆందోళనతో నిర్ణయం?

మొదటి పేజి తరువాయి

దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు టీజీపీఎస్సీ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. షెడ్యూల్ ప్రకారం జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు, ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఇది వరకే ఉత్తర్వులను సైతం జారీ చేసింది. అయితే డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు వెంటవెంటనే ఉండటంతో తాము రెండు పరీక్షలకు సన్నద్ధం కావడానికి వీలు పడటం లేదని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో డీఎస్సీ పరీక్షను సెప్టెంబర్‌లో నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగుల ఆందోళన నేపథ్యంలో గ్రూప్-2, డీఎస్సీ పరీక్షల్లో ఏదో ఒకదాన్ని వాయిదా వేయాలని భావిస్తుండగా గ్రూప్-2 పరీక్షనే వాయిదా వేసేందుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది.

సానుకూలంగా స్పందించిన సీఎం!

ఉద్యోగాల భర్తీ విషయంలో పలు డిమాండ్లను పరిష్కరించాలని నిన్న నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిన్న సాయంత్రం తన నివాసంలో ప్రజాప్రజాతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు మేలు జరిగేలా తమ ప్రభుత్వం నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయబోతున్నామని చెప్పిన ముఖ్యమంత్రి.. అభ్యర్థుల డిమాండ్ మేరకు పరీక్ష వాయిదా అంశంపైనా చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో గ్రూప్-2 పరీక్ష వాయిదాకు సీఎం సైతం సానుకూలంగా స్పందించారని.. ఈ రోజు దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నదని తెలుస్తోంది.

## కల్తీ సారా తాగి చనిపోతే రూ.10 లక్షల పరిహారమా? వాళ్లు స్వాతంత్ర్య సమరయోధులా..?

మొదటి పేజి తరువాయి

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపిస్తోంది. బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. అయితే, ఈ భారీ పరిహారంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కల్తీసారా తాగి చనిపోయిన వారి కుటుంబాలకు ఇంత మొత్తం పరిహారం ఎలా ఇస్తారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపై మద్రాస్ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. కళ్లకురిచిలో చనిపోయిన వారంతా కల్తీసారా బాధితులు మాత్రమేనని, వారేమీ స్వాతంత్ర్య సమరయోధులు కారని మహ్మద్ గౌస్ అనే వ్యక్తి ఈ పిల్ దాఖలు చేశారు. బాధిత కుటుంబాలకు ఇంత భారీ మొత్తం ఇవ్వకుండా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. 'వాళ్లు (కల్తీ సారా మృతులు) స్వాతంత్ర్య సమరయోధులు కారు.. సంఘ సేవకులు అసలే కారు. వారు చనిపోయింది ప్రజల కోసమో, సమాజం కోసమో కాదు.. కల్తీ సారా తాగడం వల్ల. అలాంటి వారికి రూ.10 లక్షల పరిహారం ఎలా ఇస్తారు?' అంటూ మహ్మద్ ప్రశ్నిస్తున్నారు. కల్తీ సారా తాగడమే చట్ట వ్యతిరేకమైన పని.. అలాంటిది కల్తీ సారా తాగి చనిపోయిన వారికి ప్రభుత్వం పరిహారం ప్రకటించడం విడ్డూరంగా ఉందని తన పిటిషన్ లో పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఆత్మీయులను పోగొట్టుకున్న వారిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలి కానీ ఇలా తాగి చనిపోయిన వారిని కాదని అన్నారు. దేశం కోసం పోరాడి చనిపోయారా.. వాళ్లు ఏమైనా స్వాతంత్ర్య సమరయోధులా.. వారి కుటుంబాలకు ఏ లెక్కన రూ. పది లక్షల పరిహారం ఇస్తారంటూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కళ్లకురిచిలో కల్తీ సారా తాగి చాలా మంది ప్రాణాలు పోగొట్టుకున్న విషయం తెలిసిందే.

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావు నియామకం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా సీనియర్ నాయకుడు కె.కేశవరావు నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ హోదాను కల్పించారు. కేబినెట్ హోదాతో పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా ఆయనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. కేశవరావు ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను కూడా రాజ్యసభ చైర్మన్ ఆమోదించారు.

# జగనన్న మెగా లేఅవుట్‌లో అక్రమాలపై విచారణ

మొదటి పేజి తరువాయి



కూటమి అధికారంలోకి రావడం...చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అయిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో అక్రమాలపై ఫోకస్ పెడుతున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే అనేక శాఖల్లో గతంలో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసేందుకు అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. తాజాగా మాజీ సీఎం వైఎస్ జగన్‌ను సైతం చంద్రబాబు ప్రభుత్వం టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే పులివెందుల్లో జగనన్న మెగా లేఅవుట్‌పై విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో 8,400 ఇళ్లను మంజూరు చేసి అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేశారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని...ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినవారిపై క్రిమినల్ కేసులు పెట్టి విచారణ జరపాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

అనర్హులకు ఇళ్లు కేటాయింపు

మాజీ సీఎం వైఎస్ జగన్‌కు బిగ్ షాక్ తగిలింది. పులివెందులలో జగనన్న మెగా లేఅవుట్‌లో అక్రమాలపై విచారణకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వంలో 8,400 ఇళ్లను మంజూరు చేసి అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేశారన్న అనర్హులపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. అంతేకాదు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని....ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారణకు ఆదేశించారు. ఇకపోతే జగనన్న మెగా లే అవుట్‌లో మూడేళ్ల క్రితం స్థలాలు మంజూరుచేశారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మూడు ఆప్షన్లు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మూడో ఆప్షన్ అయిన ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించేలా నిర్ణయించింది. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఈ పనులు అప్పగించారు. గుత్తేదారు రూ.60 కోట్ల బిల్లులు తీసుకుని పనులు నిలిపి వేశారు.

బిల్లులు చెల్లించేశారు.. ఇళ్ళు పూర్తికాలేదు

జగనన్న లేఅవుట్‌లో మొత్తం 8,400 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి 6,990 ఇళ్లకు పనులు అప్పగించారు. కానీ మూడేళ్లలో కేవలం 99 ఇళ్లు మాత్రమే పూర్తి అయ్యాయి. కానీ రూ.84 కోట్ల బిల్లులు మాత్రం చెల్లించేశారు. కానీ ఇళ్లు మాత్రం నిర్మాణం జరగలేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణం ఎక్కడికక్కడ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు విచారణకు ఆదేశించారు. అనర్హుల్ని లబ్దిదారులుగా ఎంపిక చేయడం...పనులు పూర్తి కాకుండా బిల్లులు చెల్లించిన వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభమైంది.

విగ్రహాల ఏర్పాటులోనూ అవినీతే

ఇదిలా ఉంటే ఇడుపులపాయ వైఎస్ఆర్ స్మారక రాజీవ్ నాలెడ్జ్ వ్యాలీలో 23 విగ్రహాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ విగ్రహాల ఏర్పాటుపైనా విచారణ కోరుతూ టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఇడుపులపాయలో రూ.10 కోట్లతో మొత్తం 23 విగ్రహాలు ఏర్పాటు చేశారని...ఇందులో ఒక విగ్రహం కోసం 7.61 కోట్లు ఖర్చు పెట్టారని ఫిర్యాదులో బోండా ఉమా మహేశ్వరరావు ఆరోపించారు. మిగిలిన విగ్రహాలకు మిగిలిన డబ్బులు ఖర్చుపెట్టారని....ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బోండా ఉమా కోరారు. ఈ విగ్రహాల కోసం ఇతరులు టెండర్లు వేయకుండా వైసీపీ నేత కొండారెడ్డి బెదిరించిన వ్యవహారంపైనా విచారణకు సీఐడీ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# అటు షర్మిల.. ఇటు జగన్..పోటాపోటీగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు..

మొదటి పేజి తరువాయి



ఈ నెల 8న వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నాయి ఇరు పార్టీలు. ఇప్పటి వరకు అటు షర్మిల.. ఇటు జగన్.. ఎవరికి వారు ఇడుపుల పాయ వెళ్లి..వైఎస్‌కు నివాళి అర్పించేవారు. కానీ ఇప్పుడు తొలిసారి వైఎస్ జయంతిని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు..షర్మిల. మరోవైపు ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసీపీ సైతం..ఈ విషయంలో తగ్గేదేలేదంటోంది. జులై 8.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి. సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్‌ను వరుసగా రెండు సార్లు అధికారంలోకి తీసుకువచ్చిన వైఎస్ఆర్..తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, 108 వంటి సేవల పేరు చెబితే ముందుగా గుర్తుకువచ్చేది వైఎస్ఆరే. దురదుష్టవశాత్తూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని నెలలకే.. 2009 సెప్టెంబరు 2 హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ మరణించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన జగన్..కాంగ్రెస్‌తో విభేదించి ఆ పార్టీ నుండి బయటకు వచ్చారు. అనంతరం తండ్రి పేరు కలిసొచ్చేలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. 2014 ఎన్నికల్లో కొద్దిలో అధికారాన్ని అందుకోలేకపోయిన జగన్..2019 ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. ఏపీ చరిత్రలో ఏ పార్టీకి సాధ్యం కాని రీతిలో 151 స్థానాల్లో గెలిచి అధికారాన్ని చేపట్టారు. జగన్ బలపడిన సమయంలోనే ఏపీలో కాంగ్రెస్ పార్టీ మెల్లగా అంతరించిపోయింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించిన తీరు నచ్చని ప్రజలు.. మెల్లగా వైఎస్సార్సీపీ వైపు మొగ్గారు. ఇప్పటికీ జగన్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్ కాంగ్రెస్ పార్టీదే. 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది ఎంపీలతో మొన్నటి వరకూ బలంగా కనిపించిన జగన్ పార్టీ..ఇప్పుడు బలహీనపడింది. 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ.. ఐదేళ్లు తిరిగే సరికి రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ కూడా ఓడిపోని రీతిలో 11 సీట్లకే పరిమితమయింది. ఇదే అదనుగా కాంగ్రెస్ పార్టీ ఏపీలో బలపడే ప్రయత్నం చేస్తోంది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ఏపీలో వైఎస్సార్సీపీ తరఫున ప్రచారం నిర్వహించిన షర్మిల.. ఇప్పుడు పీసీసీ చీఫ్ హోదాలో హస్తం పార్టీని బలోపేతం చేయడానికి వ్యూహాలు రచిస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో కాంగ్రెస్ కనుమరుగైంది. ఈ క్రమంలో రాష్ట్ర పార్టీపగ్గాలను వైఎస్ షర్మిల చేపట్టారు. దీంతో పార్టీ శ్రేణుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి దారుణ ఓటమే ఎదరయింది. గతంతో పోలిస్తే ఓటింగ్ శాతం పెరిగినా..సీట్లు మాత్రం రాలేదు. అయినా వెనకడుగు వేయని షర్మిల.. 2029 ఎన్నికలకు పార్టీని ఇప్పటి నుండే బలోపేతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందుకు వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని భావిస్తున్నారు. ఇప్పటి దాకా వైఎస్ వారసత్వాన్ని, ఆయన ద్వారా వచ్చిన ఓటు బ్యాంకును కాపాడుకున్న జగన్‌కు..ఇకపై గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తున్నారు షర్మిల. వైఎస్ జగన్, షర్మిల ఇద్దరూ వైఎస్ రాజశేఖర రెడ్డి వారసులే. కష్టాల్లో ఉన్న అన్నకు అండగా నిలబడటం కోసం రాజకీయాల్లోకి వచ్చిన షర్మిల.. వైఎస్సార్సీపీ విజయం కోసం రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. అయితే అన్నతో దూరం పెరగడంతో కాంగ్రెస్ గూటికి చేరిన షర్మిల.. వైఎస్ తనయగా ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తెచ్చే బాధ్యతను తలకెత్తుకున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైఎస్సార్సీపీ నుంచి వైఎస్ అభిమానులను గతంలో కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్న వర్గాలను తిరిగి హస్తం వైపు తీసుకువచ్చే ప్రయత్నాలు చేపట్టారు. ఈ క్రమంలో తొలి అడుగుగా..తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను షర్మిల ఉపయోగించుకోబోతున్నారు. జులై 8న విజయవాడలో వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు హాజరు కావాలని కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వంటి కీలక నేతలను స్వయంగా ఆహ్వానించారు..షర్మిల. ఇక గత ఐదేళ్లుగా ఏపీలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. వైఎస్ జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా ఓ వేడుకలా కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే ఎన్నికల్లో ఘోర పరాజయం నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర నైరాశ్యం కనిపిస్తోంది. దీంతో వైఎస్ జయంతి వేడుకల ద్వారా పార్టీ శ్రేణుల్లో తిరిగి ఉత్తేజం నింపే ప్రయత్నం చేస్తోంది ఆ పార్టీ. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు ఆ పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని. రక్తదానం, పుస్తకాల పంపిణీ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని క్యాడర్‌కి పిలుపునిచ్చారు. వైఎస్సార్ ఆశయాలు, విధానాలతోనే తమ పార్టీ ఏర్పడిందన్న పేర్ని.. వైఎస్ఆర్ ఆలోచనా విధానంతోనే ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఇక ఈ నెల 8న వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఇడుపుల పాయలోని వైఎస్ సమాధి వద్ద నివాళి అర్పించనున్నారు..మాజీ సీఎం వైఎస్ జగన్. కలిసి ఉంటే కలదు అధికారం అనే సూక్తిని.. ఇటీవలి ఎన్నికలు మరోసారి రుజువు చేశాయి. తెలంగాణ ఎన్నికల్లో విభేదాలను పక్కన పెట్టి కలసికట్టుగా పోరాడిన కాంగ్రెస్ పార్టీనేతలు ఉమ్మడిగా విజయం సాధించారు. ఇక గత ఏపీ ఎన్నికల్లో విడివిడిగా పోటీచేసి ఓటమిపాలైన టీడీపీ, జనసేన, బీజేపీలు..ఈ ఎన్నికల్లో కలసికట్టుగా పోటీ చేశాయి. ఊహించని విజయాన్ని సాధించాయి. 2019 ఎన్నికల్లో అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉమ్మడిగా పోరాడిన వైఎస్ కుటుంబం..ఈ ఎన్నికల్లో మాత్రం ముక్కలు చెక్కలయింది. దీంతో అధికారం కాదుకదా.. ప్రతిపక్ష స్థానానికి సైతం దూరయింది. ఏపీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్ హోదాలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన షర్మిల..వైఎస్ జగన్‌పై టీడీపీ, జనసేన పార్టీలకు మించి విమర్శలు చేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య విషయంలోనూ జగన్‌ను దోషిగా చూపిస్తూ వైసీపీతో పాడట జగన్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేశారు. అక్రమ ఆస్తుల కేసు ఛార్జ్‌షీట్‌లో వైఎస్ పేరును చేర్చడంలో జగన్ పాత్ర ఉందంటూ సంచలన వ్యా?్యలూ చేశారు. కడప, జమ్మలమడుగు వంటి బలమైన నియోజకవర్గాలను సైతం వైసీపీ కోల్పోయిందంటే..అందుకు వైఎస్ షర్మిలే కారణమన్న వాదన ఉంది. అయితే ఇంత చేసినా షర్మిల మాత్రం..జనం నుంచి ఆదరణ పొందలేకపోయారు. వైఎస్ కుటుంబ సభ్యులకు ఓటమే తెలియని కడప పార్లమెంటు నుంచి తొలిసారి పోటీ చేసి ఓటమి పాలయయ్యారు. దీంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు..వైఎస్ఆర్ అభిమానులు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్థాపించిన ప్రజా సామ్రాజ్యాన్ని చేజేతులా దూరం చేసుకున్న వైఎస్ కుటుంబం.. ఇప్పుడు వైఎస్ జయంతి వేడుకలను సైతం పోటాపోటీగా నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నాయి. మరి ఈ పోటాపోటీ వేడుకలు చూసి.. వైఎస్ ఆత్మ సంతోషిస్తుందా?

## గోల్కొండ బోనాల జాతర నేడే తొలి బోనం.. పూర్తయిన మెట్ల పూజ

మొదటి పేజి తరువాయి

కోటలోని అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ప్రారంభమయ్యే ఈ వేడుక సిటీలో దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. కోటలోని అమ్మవారికి తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపులు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి వాటితో నగర వీధులు కోలాహలంగా మారనున్నాయి. ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో వేడుక ముగియనుంది.జాతర ప్రారంభ సూచికగా జగదాంబిక అమ్మవారి ఆలయ మార్గంలోని మెట్లకు స్థానికులు శుక్రవారం పూజలు చేశారు. సిటీలో అత్యంత వేడుకగా జరిగే బోనాల జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. సిటీలోని అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. సంబరాలు ప్రశాంతంగా జరిగేలా పలు సెన్సిటివ్ ఏరియాలలో బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భక్తుల కోసం తాగునీటి కేంద్రాలు..

బోనాలకు వచ్చే భక్తుల కోసం గోల్కొండ కోటలో పలుచోట్ల తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జలమండలి అధికారులు తెలిపారు. కోట మెట్ల దగ్గరి నుంచి బోనాలు జరిగే ప్రాంతం వరకు డ్రమ్ములు, ట్యాంకులు, పంపులను ఏర్పాటు చేశారు. బోనాలు సమర్పించాక భక్తులు వంట చేసుకోవడానికి వీలుగా స్టాండ్లు కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. వాటర్ ప్యాకెట్లు, గ్లాసులు, వాటర్ క్యాంపుల దగ్గర టెంట్లు కూడా ఏర్పాటు చేశారు. రామదాసు బంధిఖాన, చోటాబజార్, జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయం, లంగర్ హౌజ్ వద్ద కూడా భక్తులకు తాగు నీరు అందించే ఏర్పాట్లు చేశామని తెలిపారు. కాగా, ఆషాఢ మాసం బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శుక్రవారం గోల్కొండ కోటలో బోనాల జాతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

## మరోసారి చంద్రబాబుకు వార్నింగ్ ఇచ్చిన జగన్

మొదటి పేజి తరువాయి



గతంలో ఎన్నడూ లేని విధంగా దాడుల సంస్కృతిని చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ శ్రేణులు దాడులను వెంటనే ఆపకపోతే... రానున్న రోజుల్లో టీడీపీ వాళ్లకు కూడా అదే గతి పడుతుందని మరోసారి వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడి, కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ కార్యకర్తను జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి ఓటు వేశారనే ఉద్దేశంతో 20 ఏళ్ల పిల్లాడిని దారుణంగా కొట్టారని జగన్ అన్నారు. ఇలాంటి దాడులు గతంలో ఎప్పుడూ జరగలేదని... రాష్ట్రంలో చంద్రబాబు ఒక భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. శిశుపాలుడి పాపాల మాదిరి చంద్రబాబు పాపాలు రోజురోజుకు పెరుగుతున్నాయని... అధికారం మారిన రోజున ఆ పాపాలు తనకు కూడా చుట్టుకుంటాయనే విషయాన్ని చంద్రబాబు గుర్తించాలని చెప్పారు. మోసపూరిత వాగ్దానాల వల్లే చంద్రబాబు గెలిచారని జగన్ విమర్శించారు. రైతు భరోసా, నిరుద్యోగభృతి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వైసీపీ శ్రేణులపై దాడులు చేయడం కాకుండా... ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని అన్నారు. నాయకులుగా ఉన్న మనం... దాడుల సంస్కృతిని ప్రోత్సహించకూడదని చెప్పారు. మూడు రోజుల పర్యటనకు గాను జగన్ కడపకు వెళ్లారు. కడప ఎయిర్ పోర్ట్ నుంచి ఆయన నేరుగా రిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్త అజయ్ కుమార్ రెడ్డిని పరామర్శించి, ధైర్యం చెప్పారు. పార్టీ తరపున అవసరమైన సాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# ఈ 'పుష్పరాజ్' పైనే పవన్ దృష్టి!

మొదటి పేజి తరువాయి



ఎర్రచందనం అక్రమ ర వాణాకు సంబంధించి ఆయనపై పలు కేసులు ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం పవన్ కళ్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. పెద్దిరెడ్డి కుటుంబం ఎర్రచందనం అక్రమ రవాణాలో ఉందన్నారు. నేపాల్ కు అక్రమంగా ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారని విమర్శించారు. నేపాల్ లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డికి చెందిన చందనం దుంగలు పట్టుబడ్డాయని, ఈ ఫైల్ తన టేబుల్ పైనే ఉందని పవన్ ఇటీవలే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఎర్రచందనం అక్రమ రవాణా వెనుక ఉన్న అసలైన పుష్పరాజ్.. పెద్దిరెడ్డి కుటుంబమేనన్నది పవన్ అనుమానమని అంటున్నారు. ఈ క్రమంలో పవన్ ఈ అంశంపై సీరియస్ గా దృష్టి సారించారు. ఏపీలో ఎర్రచందనం స్మగ్లింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిని తక్షణమే పట్టుకోవాలని పోలీసు శాఖను ఆదేశిస్తూ అటవీశాఖ మంత్రిగా పవన్ తన తొలి ప్రధాన ఆదేశాలు జారీ చేశారు. ఎర్రచందనం దుంగల అక్రమ రవాణాపై తక్షణమే విచారణ జరిపించాలన్నారు. ముఖ్యంగా ఎర్రచందనం స్మగ్లింగ్, అక్రమ రవాణా వెనక ఉన్న పెద్ద తలకాయల్ని పట్టుకోవాలని పవన్ ఆదేశించారు. నిఘా వ్యవస్థను పటిష్ఠపరచాలని సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారందర్నీ అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడెక్కడ ఎర్రచందనం డంప్ లు ఉన్నాయో గుర్తించి, ఈ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ను నడిపిస్తున్న కీలక సూత్రధారులను పట్టుకోవాలన్నారు. వారు తప్పించుకోవటానికి వీల్లేకుండా పక్కాగా కేసులు నమోదు చేయాలని కోరారు. అలాగే నేపాల్ లో పట్టుబడ్డ ఎర్రచందనం దుంగలను తిరిగి ఏపీకి తీసుకురావటంపై దృష్టి సారించాలన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ కేసుల్లో గతంలో అరెస్టై ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నవారి కార్యకలాపాలు, వారు ఎవరెవరితో లావాదేవీలు కొనసాగిస్తున్నారనే అంశాలపై నిఘా ఉంచాలని పవన్ ఆదేశాలు జారీ చేశారు. ఆ దిశగా అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఇప్పటి వరకూ నమోదు చేసిన కేసులు, వాటిలో ఎన్నింటిలో శిక్షలు పడ్డాయి? ఎన్ని వీగిపోయాయి? అందుకు కారణాలేంటి తదితర అంశాలతో తనకు సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ ఆదేశాలు జారీ చేశారు. కాగా వైఎస్సార్ జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో పట్టుబడ్డ ఎర్రచందనం డంప్ నకు సంబంధించిన నివేదికను ఆ జిల్లా అటవీ శాఖాధికారులు పవన్ కళ్యాణ్ కు అందజేశారు. అక్కడ రూ.1.6 కోట్ల విలువైన 158 దుంగలు పట్టుబడ్డాయని చెప్పారు. ఈ కేసులో పలువురు అరెస్టు చేశామని.. ఈ వ్యవహారంతో పలువురు స్మగ్లర్లకు సంబంధాలు ఉన్నాయని గుర్తించామని అధికారులు పవన్ కు వివరించారు. కాగా కడపలోని శ్రీగంధం డంపింగ్ యార్డుపై నిఘా పెంచాలని పవన్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఎర్రచందనం దుంగలను అడ్డుకునేందుకు చెక్ పోస్టుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎర్రచందనం అక్రమ రవాణాలో అసలైన పుష్పరాజులు పట్టుబడతారో, లేదో చూడాల్సి ఉంది.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(6) (గౌతమ్ న్యూస్): నల్లమల్ల అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అన్ని విధాల అభివృద్ధి పరచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అన్ని నియోజకవర్గాలకు చెందిన శాసనసభ్యులు గత రెండు రోజులుగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే...ఈ సందర్భంగా శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు అందరు కూడా శ్రీశైల మల్లన్న స్వామిని దర్శించుకున్నట్లు వనపర్తి సోషల్ మీడియా కన్వీనర్ ద్యారపోగు వెంకటేష్ తెలిపారు, నల్లమల్ల అటవీ ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యేలలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడిమేఘా రెడ్డి ఉన్నట్లు ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే శ్రీశైలం మల్లన్న దర్శనంలో పాల్గొన్నట్లు డి వెంకటేష్ తెలిపారు,

## మహానంది జాతీయ అవార్డు గ్రహీత మల్లేష్ యాదవ్ ని ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



మెట్ పల్లి /జులై(6) (గౌతమ్ న్యూస్): మహానంది జాతీయ అవార్డు పొందిన గనవేని మల్లేష్ యాదవ్ ని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జెడ్‌పిహెచ్ఎస్ మల్లాపూర్ 1999–2000,ఎస్–ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు.. తమ తోటి సహచరుడు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి యూత్ డెవలప్మెంట్ కు కృషి చేసి జాతీయ అవార్డు పొందడం అభినందనీయమని మల్లేష్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.. సన్మానించిన వారిలో.. పూర్వ విద్యార్థులు రాచకొండ నర్సయ్య, నల్ల జగన్, సుతారి లక్ష్మణ చారి, కొక్కుల మహేందర్, కంటే నర్సయ్య,చిప్ప రాజ శేఖర్,ఏనుగు సంతోష్ రెడ్డి, పోచంపల్లి లక్ష్మణ్ రెడ్డి,క్కైర దయానంద్ తదితరులున్నారు..

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



మెట్ పల్లి /జులై(6) (గౌతమ్ న్యూస్): పట్టణం లో శనివారం రోజు నా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు మున్సిపల్ డి ఈ నాగేశ్వరరావు మేనేజర్ వెంకటలక్ష్మి ఆర్వో ఉమాదేవి ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆర్ఐ అక్షయ్ ముజీబ్ మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు

## వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(6) (గౌతమ్ న్యూస్): వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన సందర్భంగా బండారు శ్రీనివాస్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే శాలువా తో సన్మానించారు, ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ కే రమేష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి శ్రీరంగాపూర్ మండల గౌడ సంఘం అధ్యక్షులు నీరుగంటి వెంకటేశ్ గౌడ్ మాజీ సర్పంచ్ మాలపల్లి సురేందర్ గౌడ్ బుణ్యాధి పూర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ గంధం రాజశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు ,మదనాపూర్ గుబ్బ శ్రీనివాసులు శెట్టి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీలో ఎంతో పేరు ప్రతిష్టలు పొందిన బండారు శ్రీనివాస్ గౌడ్ తిరిగి మళ్లీ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియామకం కావడం అభినందనీయమని అన్నారు, రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు ఆశించాలని మదనపూర్ మండల కేంద్రానికి చెందిన గుబ్బ శ్రీనివాస్ శెట్టి ఆకాంక్షించారు,

## రామవరం అంబేద్కర్ భవన్ లో బరిగెల భూపేష్ కంచర్ల జములయ్య ను ఘనంగా సన్మానించిన

### మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకత్వం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(6) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం పట్టణం అంబేద్కర్ భవన్ లో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత దేశ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రావ్ 38వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇటీవల ప్రపంచ పర్యావరణ సంస్థ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బరిగెల భూపేష్ ను మరియు ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కంచర్ల జములయ్య ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యాడ వెంకన్న, జిల్లా నాయకులు సావిటి స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా నాయకులు మాటేటి గోపాల్, కొత్తూరు మదినయ్య, గంటాడి కోటేశ్వరరావు, కూరగాయల శ్రీనివాస్ ,కాంపెల్లి దుర్గయ్య, ఇండిగపల్లి శంకర్, తిప్పారపు ఎల్లయ్య, కొత్తూరు రవి,ఇల్లందుల పోచయ్య, ఆవునూరి చంద్రయ్య ఇల్లందుల పోచయ్య, మాటేటి అంజయ్య, మద్దికుంట గణేష్, పెరిక కిరణ్, చాట్ల రామకృష్ణ, రామారావు, అన్నవరం, నాగులు మీరా,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు జిల్లాలో 1,84,717 ఎకరాలలో వానకాలం సాగు!!

## గత యాసంగి కంటే తగ్గిన వానకాలం సాగు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(6) (గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాలలో నీ గ్రామాలలో 2024 వానాకాలానికి సంబంధించి 1,84,717 రైతులు వివిధ పంటల కింద వ్యవసాయం సాగు చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు, ఇందులో 1,47,876 ఎకరాలలో వివిధ పంటలు మొక్కజొన్న, వేరుసెనగ, మినుములు, వరి, జొన్నలు, పత్తి, తదితర పంటలను సాగు చేయగా మరో 36, 841 ఎకరాలలో వివిధ రకాల పండ్ల తోటలను రైతులు సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు, జిల్లాలోని గత యాసంగి సీజన్ కంటే ఈసారి వానాకాలం సీజన్లో రైతులు ఇప్పటికీ సకాలంలో వర్షాలు రాక ఇంకా వ్యవసాయానికి ముందుకు రానట్లు తెలుస్తుంది, 2022 యాసంగి సీజన్లో 3,51,204 ఎకరాలలో సాగు చేయగా, 2023 సంవత్సరానికి గాను యాసంగి సీజన్లో 294,194 ఎకరాలలో సాగయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు, వానాకాలం గత సంవత్సరం 2023లో 44,1246 ఎకరాలలో రైతులు వివిధ పంటలను సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తుంది, జిల్లాలో మొత్తం రైతుబంధు పథకం కింద. 3,104 లక్షల మంది రైతులకు 2018 సంవత్సరం నుంచి 2023 వరకు ఇప్పటివరకు 3,981,27 కోట్ల రూపాయల నిధులను రైతుల ఖాతాలో జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు, అదేవిధంగా రైతు బీమా పథకం కింద 2018 నుంచి 2023 సంవత్సరం వరకు జిల్లాలో మొత్తం 5,805 మంది రైతులకు గాను 290 కోట్లను రైతు ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెల్లించినట్లు ఆయన తెలిపారు, అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద జిల్లాలో 2019 నుంచి 2024 వరకు మొత్తం 19,51,727 మంది రైతులకు గాను 519 కోట్ల రూపాయలను పిఎం కిసాన్ పథకం కింద రైతుల ఖాతాలు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు, ముత మీద నాగర్ కర్నూల్ జిల్లాలో గత యాసంగి సీజన్ కంటే వానాకాలం సీజన్లో పంట సాగు విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 చొప్పున రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందిస్తామని చెప్పినప్పటికీ రైతాంగం తమ తమ వ్యవసాయ భూములలో యాసంగి సీజన్ లో మాత్రమే ఎక్కువ శాతం పంటలు సాగు చేసుకుంటున్నారు వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని సకాలంలో వర్షాలు రాని పక్షంలో రైతులు అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని భావించిన రైతులు రెండు సీజన్లకు గాను ఎక్కువ శాతం యాసంగి సీజన్ లో వర్షాలు పుష్కలంగా వస్తే ఎక్కువ శాతం వ్యవసాయం సాగయే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది, ప్రభుత్వం మాత్రం పంట పండించిన రైతులకు మాత్రమే రైతు భరోసనిధులు విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ రైతులు మాత్రం సంవత్సరానికి తమ తమ వ్యవసాయ భూములలో ఒక్కటే ఒక పంట వేసుకుంటున్నట్లు తెలుస్తుంది, భూమిలో సారవంతం తగ్గిపోవడం వల్ల పంట దిగుబడి రాకపోవడం మూలంగా రైతులు ఎక్కువ శాతం యాసంగి సీజన్ లో మాత్రమే సాగు చేస్తున్నట్లు ఆయా గ్రామాల రైతులు తెలిపారు, ఇప్పటికీ వర్షాకాలంలో సాగు విస్తీర్ణం కేవలం 1,47,876 ఎకరాలలో మాత్రమే వివిధ పంటల కింద సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించారు, మొత్తం మీద రైతాంగానికి ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా కింద నిధులు విడుదల చేయాలని బ్యాంకులలో పంట రుణాలను వెంటనే ఇప్పించాలని రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేసి నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు,

# ఖరీఫ్ సీజన్ లో తగ్గిన సాగు విస్తీర్ణం!!

## నాగర్ కర్నూలు జిల్లాలో సాగు విస్తీర్ణం1,47,876 ఎకరాలు!!

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెల్లడి!!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(6) (గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాలలో నీ గ్రామాలలో 2024 వానాకాలానికి సంబంధించి 1,84,717 ఎకరాలలో రైతులు వివిధ పంటల కింద వ్యవసాయం సాగు చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు, ఇందులో 1,47,876 ఎకరాలలో వివిధ పంటలు మొక్కజొన్న, వేరుసెనగ, మినుములు, వరి, జొన్నలు, పత్తి, తదితర పంటలను సాగు చేయగా మరో 36, 841 ఎకరాలలో వివిధ రకాల పండ్ల తోటలను రైతులు సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు, జిల్లాలోని గత యాసంగి సీజన్ కంటే ఈసారి వానాకాలం సీజన్లో రైతులు ఇప్పటికీ సకాలంలో వర్షాలు రాక ఇంకా వ్యవసాయానికి పంటల సాగులో ముందుకు రానట్లు తెలుస్తుంది, 2022 యాసంగి సీజన్లో 3,51,204 లక్షల ఎకరాలలో సాగు చేయగా, 2023 సంవత్సరానికి గాను యాసంగి సీజన్లో 2,94,194 లక్షల ఎకరాలలో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు, గత సంవత్సరం వానాకాలం ఖరీఫ్ సీజన్లో 2023 లో 4,41,246 లక్షల ఎకరాలలో రైతులు వివిధ పంటలను సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తుంది, ఇప్పటివరకు నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం రైతుబంధు పథకం కింద. 3,104 లక్షల మంది రైతులకు గాను 2018 సంవత్సరం నుంచి 2023 వరకు ఇప్పటివరకు 3,981,27 కోట్ల రూపాయల నిధులను రైతుల ఖాతాలో జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు, అదేవిధంగా రైతు బీమా పథకం కింద 2018 నుంచి 2023 సంవత్సరం వరకు జిల్లాలో మొత్తం 5,805 మంది రైతులకు గాను 290 కోట్లను రైతు ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెల్లించినట్లు ఆయన తెలిపారు, అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద జిల్లాలో 2019 నుంచి 2024 వరకు మొత్తం 19,51,727 మంది రైతులకు గాను 519 కోట్ల రూపాయలను పిఎం కిసాన్ పథకం కింద రైతుల ఖాతాలు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు, మొత్తం మీద నాగర్ కర్నూల్ జిల్లాలో గత



యాసంగి సీజన్ కంటే ప్రస్తుత వానాకాలం ఖరీఫ్ సీజన్ లో పంట సాగు విస్తీర్ణం తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తుంది, ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 చొప్పున రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందిస్తామని చెప్పినప్పటికీ రైతాంగం తమ తమ వ్యవసాయ భూములలో యాసంగి సీజన్ లో మాత్రమే ఎక్కువ శాతం పంటలు సాగు చేసుకుంటున్నారు, వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని సకాలంలో వర్షాలు రాని పక్షంలో రైతులు పెట్టుబడి కూడా రాకపోవడం అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని భావించిన రైతులు రెండు సీజన్లకు గాను ఎక్కువ శాతం యాసంగి సీజన్ లో అప్పటివరకు వర్షాలు పుష్కలంగా వస్తే ఎక్కువ శాతం వ్యవసాయం సాగయే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పంట పండించిన రైతులకు మాత్రమే రైతు భరోసనిధులు విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ రైతులు మాత్రం ప్రతి సంవత్సరం తమ తమ వ్యవసాయ భూములలో ఒక్కటే ఒక పంట వేసుకుంటున్నట్లు తెలుస్తుంది, భూమిలో సారవంతం తగ్గిపోవడం వల్ల పంట దిగుబడి రాకపోవడం మూలంగా రైతులు ఎక్కువ శాతం యాసంగి సీజన్ లో మాత్రమే సాగు



చేస్తున్నట్లు ఆయా గ్రామాల రైతులు తెలిపారు, ఇప్పటికీ వర్షాకాలంలో సాగు విస్తీర్ణం కేవలం 1,47,876 ఎకరాలలో మాత్రమే వివిధ పంటల కింద సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించారు, మొత్తం మీద రైతాంగానికి ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా కింద నిధులు విడుదల చేయాలని బ్యాంకులలో పంట రుణాలను వెంటనే ఇప్పించాలని రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేసి నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపకపోవడం కేవలం ప్రకటనలు హామీల వరకే పరిమితం అవుతున్నారని అందుకే రైతులు వ్యవసాయం పైన ఆసక్తి చూపకపోతున్నారని పలు రైతులు అంటున్నారు, వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఇప్పటికే గ్రామాలలో రైతులకు వ్యవసాయ సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు రైతు భరోసా కు సంబంధించిన పథకం అమలు కోసం రైతులనుంచి అభిప్రాయ సేకరణ చేపడుతున్నారు, ఆ తర్వాత జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో మొత్తం సాగు వివరాలు ఏ రైతు ఏ పంట పండించిన సంగతి వ్యవసాయ అధికారులు రైతుల పొలాల దగ్గర వెళ్లి వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తుంది, దీని ప్రకారం రైతు భరోసనిధులు ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు, వ్యవసాయానికి నోచుకోని భూములకు గుట్టలు రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు జాతీయ రహదారి రోడ్లకు, రైతు బంధు పథకం కింద నిధులు విడుదల చేసిన గత ప్రభుత్వం కోట్ల రూపాయల డబ్బు దుర్వినియోగానికి పాల్పడిందని అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితోనా వ్యవసాయం చేసే రైతుకు రైతు భరోసానిధులు ఇవ్వడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది, కానీ రైతులు మాత్రం తమ తమ వ్యవసాయ పొలాలలో కేవలం యాసంగి సీజన్ లో మాత్రమే ఒక పంట మాత్రమే వ్యవసాయం చేసుకుంటున్నామని అంటున్నారు,

# పర్యాటక రంగం అభివృద్ధితో నిరుద్యోగులకు ఉపాధి!!

## పర్యాటకరంగా అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధం!! రాష్ట్ర మంత్రులు వెల్లడి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(6) (గౌతమ్ న్యూస్): తెలంగాణలో పర్యాటక రంగ అభివృద్ధితో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి



చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు, గత రెండు రోజుల నుంచి నాగర్కర్నూల్ జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలోని పర్యాటక కేంద్రాలను, పరిశీలించారు, పులులు, శైవ క్షేత్రాలు, జలపాతాలకు నిలయమైన నల్లమల అటవీ ప్రాంతాన్ని దేశ, విదేశాల పర్యాటకులను రప్పించే దిశగా నల్లమల్లలో ఏకో టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు మంత్రులు దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు తెలిపారు, శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్లలో పర్యాటకరంగం అభివృద్ధికై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని, నిరంజన్ షావలి దర్గాను సందర్శించి దర్శించుకున్నారు. అనంతరం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామ శివారు చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు 75 వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి 350 మొక్కలు నాటారు. తదనంతరం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి, నల్లమల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను





పరిశీలించారు. ఫరహాబాద్ వ్యూ పాయింట్ ను బృందం సభ్యులు సందర్శించారు.

### అక్కడే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ....

నల్లమల్ల అటవీ ప్రాంతంలో అందమైన ,అత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ విదేశాల పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి చెప్పారు. టూరిజం అభివృద్ధితోపాటు తెలంగాణ నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే దిశగా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కొన్ని దేశాల్లో వనరులు లేకపోయినప్పటికీ పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి అత్యధిక వనరులు ఉన్నాయని, వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకొని పర్యాటక రంగాన్ని మరింతగా బలోపేతం చేసే దిశగా కృషి చేసేందుకే నేడు నల్లమల్లలు స్టడీ టూర్ ను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పురాతన సంపద, కళ లు ఉన్నాయని వాటిని ఆ దిశగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పురాతనబి కట్టడాలు, కొండలు, గుట్టలు, పురాతన గొప్ప దేవాలయాలు, పురాతన కళా సంపద ఉన్నాయని ,పర్యాటకులను రప్పించే ప్రదేశాలు చాలా ఉన్నాయని,పర్యాటక ప్రాంతాల ద్వారా స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, లభిస్తాయని తద్వారా రాష్ట్రానికి ఆదాయం కూడా సమకూరుతుందని తెలిపారు. టూరిజం మరియు ఫారెస్ట్ శాఖలు సంయుక్తంగా పీపీపీ పద్ధతి ద్వారా పర్యాటకంగా ఆదాయం పెంచే కార్యాచరణ రూపొందించ నున్నట్లు తెలిపారు. అడవులను సంరక్షిస్తూ, అడవులలోని అందాలను ప్రకృతి ప్రేమికులు ఆస్వాదించే విధంగా ఆయా ప్రదేశాలను అభివృద్ధిని చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. నల్లమల్ల ప్రాంతంలో అడవులను పచ్చదనాన్ని కాపాడుతూనే తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు. పచ్చదనంతో ప్రసిద్ధి గాంచిన నల్లమల్లను టూరిజం హబ్బుగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగం అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మంత్రుల ఎమ్మెల్యేల బృందం నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రదేశాలను సందర్శించినట్లు, నల్లమల్ల అడవి ప్రాంతంలో గల బౌరాపూర్ టెంపుల్, పరహాబాద్ లో వ్యూ పాయింట్ ప్రకృతి ప్రేమికులకు చాలాబిఆనందాన్నిస్తుందని, ఇలాంటి ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు నల్లమల్ల ప్రాంతంలోబి అనేకంగా ఉన్నాయని కావున నల్లమల్ల అడవి ప్రాంతం టూరిజం హబ్ గా, టూరిజం డెస్టినేషన్ గా ఉండబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్, పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హొలికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డీఎఫ్వో రోహిత్, ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి సంస్థ లో ఖాళీగా ఉన్న 272 పోస్టులకు
# ఈనెల 20, 21వ తేదీన రాత పరీక్ష
### సింగరేణి జీఎం పర్సనల్, వెల్ఫేర్, ఆర్ సి బి ఆర్ దీక్షితులు వెల్లడి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **/జులై(6) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సింగరేణి సంస్థ లో ఖాళీ గా ఉన్న 272 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో భర్తీ చేయుటకు ఈ నెల 20 మరియు 21 వ తారీఖులలో వ్రాత పరీక్ష. సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఆయా విభాగాలలో ఖాళీగా ఉన్న 10 కేటగిరిలలో గల 272 పోస్టులైన మేనేజ్మెంట్ ట్రైనీ(మైనింగ్), మేనేజ్మెంట్ ట్రైనీ( ఎఫ్-ఏ), మేనేజ్మెంట్ ట్రైనీ( పర్సనల్), మేనేజ్మెంట్ ట్రైనీ ( ఐఈ), జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రైనీ (హైడ్రో జియాలజిస్ట్), మేనేజ్మెంట్ ట్రైనీ ( సివిల్), జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, జనరల్ డ్యూటి మెడికల్ఆఫీసర్, సబ్ ఓవర్సీస్ ట్రైనీ పోస్టులను ప్రత్యక్ష నియామకాల (ఎక్స్టర్నల్) పద్ధతిలో భర్తీ చేయుటకు ఎంప్లాయ్మెంట్ నోటిఫికేషన్ నెంబర్ 01/2024 ప్రకారం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 20.07.2024 మరియు 21.07.2024 తారీఖులలో హైదరాబాద్ నందు కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించబడునని, కావున అభ్యర్థులు సింగరేణి సంస్థ వెబ్సైట్ (https://scclmines.com) ద్వారా అడ్మిట్ కార్డ్/ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేకొనవలెనని మరియు అభ్యర్థుల మెయిల్ ఐడి కి కూడా డౌన్లోడ్ చేసుకొవటానికి లింక్ కూడా పంపించటం జరిగినధి అని, పరీక్ష తేదీ, సమయం మరియు సెంటర్ పేరు హాల్ టికెట్ నందు పోస్టులవారిగాపొందు పరిచామనిజిఎం(సెక్యూరిటీ)/జిఎం(పర్సనల్) వెల్ఫేర్-ఆర్సిబి.ఆర్. ధీక్షితులు తెలిపారు. ఈ సందర్భంగా బి.ఆర్ ధీక్షితులు మాట్లాడుతూ పోస్టులన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) ద్వారా పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని, ఎవరైనా సామాజిక మాధ్యమాలలో మెసేజ్ మరియు ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే ప్రలోభాలకు గురికాకుండా సింగరేణి సంస్థ విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారికి తెలియజేయాలని అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సంస్థ ఛైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ పేర్కొన్నారని తెలిపారు.

## తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి
# శ్రీధర్ బాబు ని కలిసి వినతి పత్రం ఇచ్చిన
### తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ నేతలు
### ఆరేపల్లి రాజేందర్, కూసపాటి శ్రీనివాస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**/జులై(6) (గౌతమ్ న్యూస్):** తెలంగాణ చర్మకారుల సంఘాల చైర్మన్ డా.ఆరేపల్లి రాజేందర్ ,కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐటి ఇండస్ట్రియల్ మినిస్టర్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కలిసి తెలంగాణ ఉన్న లిడ్ క్యాప్ భూముల లో మెగా లెదర్ పార్కులు ప్రారంభించి మాదిగ, మాదిగ ఉపకులాల ట్రైనింగ్ చేసిన ఆర్టిజన్ తో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లిడ్ క్యాప్ ప్రస్తుత TSLIPC లో ప్రభుత్వం నియమించిన పాత కమిటీని రద్దుచేసి కొత్త గా కమిటీని ఏర్పాటు చేసి దానిలో తెలంగాణ చర్మకార సంఘాల జేఏసీ ని నియమించాలని అదేవిధంగా టీఎస్ ఎల్ఐపిసి ఎండి శ్రీనివాస నాయక్ తో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన లెదర్ పార్క్ లకు బడ్జెట్ కేటాయించి షేడ్ లు , భవనాలు ఉన్న ప్రదేశాలలో వెంటనే లెదర్ పార్కులను నిర్మించాలని ఈ మధ్యనే ఫిబ్రవరి 2024 బడ్జెట్ సమావేశాలలో అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించిన రెండు మెగా లెదర్ పార్క్ లను హైదరాబాద్, కరీంనగర్లలో వెంటనే ప్రారంభించి మిగతా చోట్ల లెదర్ పార్కులని పునః ప్రారంభించాలని తెలంగాణ అంతట ట్రైనింగ్ చేసిన ఆర్టిజెన్స్ తో పాటు మాదిగ,మాదిగ కులాల నిరుద్యోగుల యువతకు అందరికీ ఉద్యోగ,ఉపాధి కల్పించాలని వారిని కోరారు దానికి వారు సానుకూలంగా స్పందించి త్వరలో ఎండి గారితో చర్చించి కమిటీని రద్దు చేసి కొత్త కమిటీలో తెలంగాణ చర్మకార సంఘాల జేఏసీ ని నియమించి వెంటనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ మరియు చర్మకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా చేయాలి!!

## బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము డిమాండ్,


నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**/జులై(6) (గౌతమ్ న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రానికి అతి సమీపంలో పెబ్బేరు కు వెళ్లే రహదారిలో ఉన్న తిరుమలయ్య గుట్ట సన్నిధిలో వెలసిన అభయాంజనేయ స్వామికి వనపర్తి జిల్లా బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము కుటుంబ సమేతంగా అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా భజనలు నిర్వహించారు. అనంతరం పూజ కు హాజరైన ఆడపడుచులందరికీ పసుపు కుంకుమ సమర్పించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ వనపర్తి జిల్లాను పర్యాటక



కేంద్రంగా ప్రకటిస్తే దాదాపు రెండు మూడు వందల కుటుంబాలు వారికి జీవనోపాధి కూడా కలుగుతుందని కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని పోల్చే విధంగా అక్కడి దేవాలయం ఏ విధంగా ఉందో అదే విధంగా ఏడుకొండలు వనపర్తి సమీపంలోని తిరుమలయ్య గుట్ట అందరికీ దర్శనమిస్తుంది,



ఈ గుట్ట పైన వనమూలికలు, ఉడక అనేక మూలికలు బ్రహ్మాండంగా గుట్టపైన ఉన్నాయి గతంలో హైదరాబాదు నుండి సర్వే కూడా చేసినారు సంజీవిని మొక్క ఉందని వారు తెలియజేయడం జరిగింది, బచ్చు రాము అన్నారు, ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వనపర్తి జిల్లా తిరుమలయ్య గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రతి నెలలో చివరి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు. జిల్లాకు సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పట్టణానికి సంబంధించిన బిజెపి నాయకులు పలుమార్లు నియోజకవర్గ నాయకులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. తిరుమలయ్య గుట్టతోపాటు వనపర్తి నుండి పెబ్బేరు కు వెళ్లే అటవీ ప్రాంతం మార్గంలో గుట్ట సమీపంలో 58 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు 5 గుంటల స్థలాన్ని కేటాయించి అక్కడ పర్యాటక కేంద్రంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు, వనపర్తి నియోజకవర్గ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భక్తులు ఈ ప్రాంత ప్రజలు అందరూ కలిసి తిరుమలయ్య గుట్టను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషిగా పాటుపడాలని కోరారు. ఎన్నో





సంవత్సరాల నుంచి తిరుమలయ్య గుట్ట ప్రత్యేక చరిత్ర ఉన్న సంగతి ఆయన గుర్తు చేశారు, ప్రతి శ్రావణ మాసంలో భక్తులు వివిధ గ్రామాల నుంచి వివిధ ప్రాంతాలనుంచి తండోపతండాలుగా తిరుమలయ్య గుట్టను దర్శించుకుని దర్శన భాగ్యాన్ని కల్పించుకుంటున్నారని అలాంటి భక్తుల కోసం ఎలాంటి వసతులు సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఇలాంటివి మహిమగల తిరుమల తిరుపతి దేవస్థానాన్ని పోల్చే విధంగా ఇక్కడ కనిపిస్తున్నాడు ఈ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాల నుంచి ఆశిస్తున్న కోరికను చిరకాల వాంఛను రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము కోరారు,

# ప్రైవేటీకరణను అడ్డుకుంటేనే సింగరేణి సంస్థకు మనుగడ

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా.
### బొగ్గగనుల వేలంను నిరసిస్తూ సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట రిలే దీక్షలు ప్రారంభం.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **/జులై(6) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటేనే సింగరేణి సంస్థ మనుగడ ఉంటుందని, కోల్ బెల్ట్ ప్రాంతాల యువతకు ఉపాది అవకాశాలు లభిస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. తెలంగాణలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకుతోపాటు ఇతర బొగ్గుబ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారం రోజులపాటి చేపట్టనున్న రిలే నిరాహారదీక్షల తొలిరోజు శిభిరాన్ని శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కుబేరులకు కట్టబెట్టి మరింత కుబేరులను చేసే చర్యలకు పాల్పడుతోందని, ఇది పరోక్షంగా ఆర్థిక నేరానికి పాల్పడటమేనన్నారు. ప్రజలకు చెందాల్సిన బొగ్గు నిక్షేపాలు బడాబాబులకు కట్టబేడతామంటే చూస్తూ ఊరుకోబోమని, ప్రజా ఉద్యమాలతో మోడీకి కంటిమీద కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. బొగ్గు వెలికితీతలో సుధీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను కాదని లాభాలకోసం పనిచేసే ప్రభుత్వేతర ప్రైవేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను అప్పగించడం పరోక్షంగా సింగరేణి



సంస్థను నిర్వీర్యం చేసే చర్యల్లో భాగమేనని, తెలంగాణ ప్రజలు, తెలంగాణ పరిశ్రమలంటే కేంద్రానికి నిర్లక్ష్యమెందుకో సమాదానం చెప్పాలన్నారు. సింగరేణి సంస్థను పరిరక్షించుకునే భాధ్యత తెలంగాణ సమాజంపై ఉందని, అందుకోసం విపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు చేపట్టబోయే ఆందోలన, పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. బొగ్గగనుల వేలం పాటను నిరసిస్తూ చేపట్టిన వారం రోజుల నిరసన దీక్షలు విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారుడు దమ్మాలపాటి శేషయ్య, కేంద్ర కార్యదర్శి,వంగా వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి, ఏరియా బ్రాంచ్ నాయకులు వి.మల్లికార్జున్ రావు, ఎస్.వి.రమణమూర్తి, జె.గట్టయ్యా, కె రాములు, కిష్టాపర్, మధు కృష్ణ,సందెబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరావు, చంద్రయ్య, బండారు మల్లయ్య, ఉర్సు శివ దర్శనం , మండల్ రాజు,నాగయ్య, భూక్య దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, గోపి కృష్ణ, టి. లక్ష్మినారాయణ, నూనావత్ గోవిందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమనిషి పై పెత్తరికం!!

## వనపర్తి కాంగ్రెస్ లో గ్రూప్ తగాదాలు!!
## గ్రూప్ తగాదాలను జీర్ణించుకొని ఎమ్మెల్యే!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**/జులై(6) (గౌతమ్ న్యూస్):** వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ లో గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు గ్రూప్ తగాదాలు వర్గ బేధాలు రోజురోజుకు పెరిగిపోతున్నట్లు ఆ పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, పది సంవత్సరాల పార్టీ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీని మూడోసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి అధికారంలోకి అష్టకష్టలతో కేవలం 64 మంది ఎమ్మెల్యేలతో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీలో ఆరు నెలల సమయం కాకముందే గ్రూప్ తగాదాలు, వర్గ విభేదాలు భగ్గుమన్నాయి, కాంగ్రెస్ పార్టీలో 1970 నుంచి విద్యార్థి సంఘం నాయకునిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన చిన్నారెడ్డి,





వనపర్తి జిల్లా పరిధిలోని గోపాల్ పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామానికి చెందిన జిల్లెల చిన్నారెడ్డి 1985లో కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకునిగా రంగ ప్రవేశం చేశారు, అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీలో గాంధీ కుటుంబంలో ఒక వారసునిగా దేశ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ఆనాటి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తో పాటు, నేటితరం అగ్ర నాయకులు శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తో జి, చిన్నారెడ్డికి ఎంతో పరిచయాలు ఉన్నప్పటికీ గత అసెంబ్లీ ఎన్నికల లో వనపర్తి శాసనసభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ వచ్చినప్పటికీ ఆ తర్వాత ప్రజా వ్యతిరేకత నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల వ్యతిరేక తో గెలుపు గుర్రాలకు టికెట్లు ఇవ్వాలని అధిష్టానాని ఒత్తిడి తీసుకురావడం వల్ల కాంగ్రెస్ నాయకులు పిసిసి అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చిన్నారెడ్డి వచ్చిన టికెట్టు రద్దు చేస్తూ వనపర్తి నియోజకవర్గంలో ప్రజా ఆదరణ కలిగిన ప్రజానాయకుడు ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉన్నట్లు సర్వేల ద్వారా తెలుసుకున్న అధిష్టానం పెద్దమందడి మండల పరిషత్ అధ్యక్షునిగా టిఆర్ఎస్ పార్టీలో ఉండి ఎన్నికల ముందు కాంగ్రెస్లో తీర్చం పుచ్చుకొని అనతి కాలంలోనే నియోజకవర్గంలో ప్రజల్లో పెద్ద ఎత్తున ఆధారభిమానాలు పొందడం వల్ల గుర్తించిన అధిష్టానం మేఘా రెడ్డికి టికెట్ కేటాయించారు, ఆ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి టిఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ జెండా ఎగరవేశారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా గెలుపు గుర్రాలకు టికెట్లు కేటాయించి అధికారంలోకి రావడం జరిగింది, కనీసం ఈసారైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని సంకల్పంతో ప్రతి కార్యకర్త కూడా కష్టపడి నిరంతరం కృషి చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు, కానీ వనపర్తి నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీలో విభేదాలు గ్రూపు తగాదాలు రోజురోజుకు తారస్థాయికి చేరుకుంటున్నాయి, నాలుగు సార్లు శాసనసభ్యునిగా రాష్ట్ర మాజీ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేసిన ఈ చిన్నారెడ్డి ఇటీవల రాష్ట్రంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా పనిచేస్తున్న సందర్భంలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆయనను తాటి గుర్తించి 2024లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించారు,ఈ విధంగా అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా పేరుపొందిన జి, చిన్నారెడ్డి వనపర్తి లో టిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక శత్రువులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీ కి భంగం కలిగిస్తున్నాడని నష్టం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి తో పాటు వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్ , సమన్వయకర్త ఎల్ ,సతీష్, టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ డి, వెంకటేష్



తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు, ఇటీవల ఖిల్లా గణపురం మండల పరిషత్ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు హాజరు కావడం టిఆర్ఎస్ పార్టీ ఎంపీపీని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు, జి చిన్నారెడ్డి ఒక సీనియర్ నాయకునిగా పెద్దమనిషిగా పేరు ఉన్నప్పటికీ గ్రూపు తగాదాలు సృష్టించి కాంగ్రెస్ పార్టీకి భంగం కలిగిస్తున్నాడని ఆరోపించారు, నేను సీనియర్ అంటూ చిన్నారెడ్డి సమావేశాలలో మాట్లాడడం మంచిది కాదని కాంగ్రెస్ పార్టీలో సీనియర్ జూనియర్ అంటూ ఉండదని కాంగ్రెస్ పార్టీ శ్రేయస్ కోసం ప్రతి ఒక్కరు తారతమ్యాన్ని లేకుండా పనిచేయాలని ఎమ్మెల్యే తో పాటు ఆయన వర్గం అంటుంది,ఈ విషయం గత కొన్ని రోజుల నుంచి వనపర్తి నియోజకవర్గం లో కొనసాగుతుంది, గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు వచ్చిన టికెట్ రాకుండా చేయడం వల్ల మనసులో పెట్టుకున్న పెద్దమనిషి తన మౌనవని ఎవరికి చెప్పకుండా చాప కింద నీరు లాగా రాజకీయాలు చేస్తున్నాడని ఎమ్మెల్యే వర్గం ఆరోపిస్తుంది, నియోజకవర్గంలో గత పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తగడానికి కారణం గ్రూపు తగతాలు వర్గ భేదాలు అందుకు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎన్నికలలో ఆయన నచ్చి నచ్చక పని చేశాడని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా వంతుకు గంతేస్తూ కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ రాకుండా చేయడంలో పాత్ర ఉందని ఆరోపించారు, అంతేకత్తా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఓటమికి కారణం చిన్నారెడ్డి వర్గం కారణమని ఎమ్మెల్యే అనుచరులు అంటున్నారు, వనపర్తి నుంచి శాసనసభ్యులు మెగా రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే ఆయనకు టికెట్ వస్తే నేను సంపూర్ణంగా మద్దతు ప్రకటించి గెలిపించుకుంటానని సీనియర్ నాయకుడు చిన్నారెడ్డి అప్పట్లో హామీ ఇచ్చినప్పటికీ ఎన్నికల్లో మాత్రం టికెట్ వచ్చిన తర్వాత మేఘారెడ్డి గెలుపు కోసం కృషి చేయకుండా అప్పటినుంచి చిన్నారెడ్డి మాట తప్పి ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పనిచేశాడని ఆరోపిస్తున్నారు, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే వర్గం ఆరోపిస్తుంది, ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట మాట్లాడుతూ సీనియర్ నాయకుడు అందరికీ చెప్పవలసిన పెద్దమనిషి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీని లో లోపల భ్రష్టు పట్టించే కార్యక్రమానికి స్వస్తి పలకాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులను ఇతర పార్టీల నాయకులను ప్రోత్సహించకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పటిష్టంగా పనిచేయాలని ఎమ్మెల్యే వర్గం డిమాండ్ చేస్తుంది, మరో పక్క చిన్నారెడ్డి వర్గం మాత్రం ఎమ్మెల్యే వర్గం పైన పదేపదే ఆరోపణలు చేస్తూ ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేర్చుకోవడం ఎంతవరకు సమంజసం అని టిఆర్ఎస్ పార్టీలో గతంలో పనిచేసే కాంగ్రెస్ పార్టీ పైన బురదగిన రాజకీయాలు చేసిన కొంతమంది కరుడుగట్టిన టిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న ఎమ్మెల్యే పై చిన్నారెడ్డి వర్గం గురు గా ఉంది, అయినప్పటికీ చిన్నారెడ్డి కూడా ఇతర పార్టీలకు చెందిన నాయకులను ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న సంగతి ఎమ్మెల్యే వర్గం ఎత్తి చూపిస్తుంది, కాంగ్రెస్ పార్టీని కొన్ని సంవత్సరాల పాటు నమ్ముకుని ఏ పార్టీలో చేరకుండా సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలవకుండా ఎమ్మెల్యే ఏకపక్షంగా ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడం చిన్నారెడ్డి వర్గం తప్పుపడుతుంది,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచి కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని కలిసికట్టుగా అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే వర్గీయులు అంటున్నారు, వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో టికెట్ల పంపిణీ కార్యక్రమం అభ్యర్థుల ఎంపిక ఎలాంటి లోటుపాటలు లేకుండా సామ రహస్యంగా చిన్నారెడ్డి, కృషిచేసి ఎమ్మెల్యే కు సహకరించాలని ఎమ్మెల్యే వర్గం కోరుతున్నారు, కానీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ఎవరు ఆధిపత్యం కొనసాగుతుందో అర్థం కావడం లేదని టికెట్ల పంపిణీలో చిన్నారెడ్డి మధ్య ఎమ్మెల్యే మధ్య మళ్లీ సమస్య జటిలమయ్యే ప్రమాదం ఉందని ఆ పార్టీ శ్రేణులు అంటున్నారు, ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం గొప్ప విశేషమని పార్టీని మరో 10 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యేకు సహకరించాలని ఎమ్మెల్యే అనుచరులు అంటున్నారు, కానీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి చిన్నారెడ్డి మాత్రం మౌనం వీడకుండా తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు, రాబోయే రెండు మూడు నెలల్లో వనపర్తి కాంగ్రెస్ గ్రూప్ తగాదాల కు స్వస్తి చెప్పకుంటే కాంగ్రెస్ పార్టీకి కష్ట కాలం తప్పదు, వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఆయనకు సహకరించి నియోజకవర్గం అభివృద్ధికి చిన్నారెడ్డి సూచనలు సలహాలు ఇస్తూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు, కానీ ఏమి జరుగుతుందో రోజు రోజుకు వేచి చూడాలి,

# శీతల పండుగను ఒకే రోజు జరుపుకోవాలి

## సేవాలాల్ సేన రాష్ట్ర కో-కన్వీనర్ ధరావత్ వెంకన్ననాయక్



మానుకోట జిల్లా /జులై(6) (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలో సేవలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ ధరావత్ వెంకన్న నాయక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సీత్ల పండుగను పెద్ద పుషాల కార్తెలో మొదటి, రెండో మంగళవారాల్లో గిరిజనులు జరుపుకుంటారు. కానీ అలా కాకుండా అందరూ జులై రెండవ మంగళవారం అయిన జులై నెల 9వ తేదీన ఒకే రోజున జరుపుకుంటే ప్రభుత్వం నుంచి సీత్లాపండుగకు గుర్తింపు వస్తుంది. దీంతో ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించే అవకాశం ఉంటుంది. భారతదేశంలో నివసించే అన్ని కులాల వారి పండగకు ప్రభుత్వం సెలవు ప్రకటిస్తుంటే, గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతి, సీత్లాభవాని పండగలను ప్రభుత్వం గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలి. తెలంగాణ రాష్ట్రంలో 10 శాతం ఉన్న గిరిజనులకు ఒక్కరోజు కూడా సెలవు లేకపోవడం, ఎన్నికల అప్పుడు మాత్రమే గుర్తొచ్చే లంబాడీలకు, ప్రభుత్వాలు ఏం చేయకపోవడం, ఇప్పటికైనా ప్రభుత్వం సేవాలాల్ జయంతి, శిథిల భవాని పండగలకు సెలవు ప్రకటించి గిరిజనులను గుర్తించాలి. లేనియెడల వచ్చే ఎన్నికలలో మా గిరిజనుల సత్తా ఏమిటో చూపిస్తాం అని అన్నారు. రాష్ట్రంలో గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. గిరిజనులందరికీ సీత్ల భవాని అనుగ్రహం ఉండాలి అని సేవాలాల్ సేన రాష్ట్ర కో-కన్వీనర్ వెంకన్న నాయక్ అన్నారు.

# పుస్తకాలు పంపిణీ చేసిన దాత బానోత్ వినోద్ కుమార్



మానుకోట జిల్లా /జులై(6) (గౌతమ్ న్యూస్): శనివారం మానుకోట జిల్లా ఈదులపూస పల్లి ఉమ్మడి గ్రామం, ఎంపీపీస్ దర్గ తండా పాఠశాల నందు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన దాత బానోత్ వినోద్ కుమార్ (ఇంజినీర్) లాక్యతండా చేత 5,000 విలువైన నోటు పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. ముందు ముందు దాతలు ఎవరైనా ఉంటే, ముందుకు వచ్చి పిల్లలకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజేత ఉపాధ్యాయుడు శంకర్, వీరన్న సి. ఆర్. పి, ఎండీ ఖదీర్ పాషా, రమేష్, గ్రామస్తులు నరేష్, వీరన్న, శాంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపిన ప్రధానోపాధ్యాయురాలు విజేత.

# మాజీ ఉప ప్రధానమంత్రి స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి ఘనమైన నివాళులు అర్పించిన

## ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్








మానుకోట జిల్లా /జులై(6) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పట్టణంలో కేంద్రంలో ఉన్న బాబుజగ్జీవన్ రామ్ విగ్రహంనికి తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో, సంఘం జిల్లా అధ్యక్షులు దళితరత్న కామ సంజీవరావు అధ్యక్షతన, బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఆర్డిఓ అలివేలు, మానుకోట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మార్నేని వెంకన్న లు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో జాతీయ మహా నాయకునిగా పేరు గాంచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తరువాత భారత జాతీయ రాజకీయ సామాజిక రంగాలను అంతగా ప్రభావితం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని వారి మరణం 1986 సంవత్సరంలో జూలై 6న మరణించినారు వారి యొక్క 38వ వర్ధంతి కార్యక్రమం ద్వారా ఆయనని స్మరించుకోవడం చాలా స్ఫూర్తినిచ్చిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య , ఏ.బి.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఇనుగుర్తి సుధాకర్, బిఎస్ఎన్ఎల్ టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ పొన్నాల యుగేందర్, యువ న్యాయవాది దర్శనం రామకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పేట్ల వీరన్న, ప్రముఖ శిల్పి మంగళంపల్లి కన్న, జిల్లా కార్యదర్శి నిరుడు సామేలు, దళిత నాయకులు సోమారపు వీరస్వామి, సంఘ నాయకుడు మంద శశి, మున్సిపాలిటీ కౌన్సిలర్ డౌలగర్ శంకర్, అంబాల శివకుమార్, ఎస్.డబ్ల్యూ.ఓ పూర్ణ చందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేసి తిరిగి సింగరేణికి కేటాయించాలని దీక్షలు చేస్తున్న ఏఐటియుసి

## సంఘీభావం తెలిపిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్.కె ఫాయూం ,బరిగెల భూపేష్ , ఎస్.కె ఖయ్యూం.



కొత్తగూడెం/జులై(6) (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి బొగ్గు బ్లాకుల వేలాన్ని వ్యతిరేకిస్తూ రిలే దీక్షలు చేస్తున్న ఏఐటియుసి నాయకులకు సంఘీభావం వ్యక్తం చేసిన(ఏఐఎస్ఎఫ్) అఖిలభారత విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి ఎస్.కె ఫాయూమ్,(ఏఐవైఎఫ్) అఖిలభారత యువజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖయ్యూం, జిల్లా నాయకులు గూగుల్ నగేష్, సింగిరాల రమేష్, రసూల్ పాషా, మజ్జిగ రణధీర్ తదితరులు పాల్గొన్నారు

# కేయూ పాలకమండలి సభ్యుడిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ సంకినేని వెంకట్



హనుమకొండ/జులై(6) (గౌతమ్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడిగా ప్రొఫెసర్ సురేష్ లాల్ నియమితులయ్యారు. కాకతీయ యూనివర్సిటీ బలోపేతానికి కృషి చేస్తూ విద్యార్థులకు యూనివర్సిటీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటానని సురేష్ లాల్ తెలిపారు. నూతన పాలకమండలి సభ్యుడిని రాజనీతి శాస్త్ర విభాగపు అధ్యాపకులు డాక్టర్ సంకినేని వెంకట్ తో పాటు పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# తమిళనాడులో రాష్ట్ర అధ్యక్షులకే సెక్యూరిటీ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి

## ఆర్మ్ స్ట్రాంగ్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి బి.ఎస్.పి జిల్లా యూనిట్ ఆద్వర్యంలో నిరసన



మానుకోట జిల్లా/జులై(6) (గౌతమ్ న్యూస్): బి.ఎస్.పి తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్మ్ స్ట్రాంగ్ ను పాశవికంగా హత్య చేసిన కిరాతకులు కఠినంగా శిక్షించాలి బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ కేంద్ర, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం కోర్టు సెంటర్ డా.అంబేద్కర్ విగ్రహం వద్ద మహబూబాబాద్ జిల్లా యూనిట్ ఆద్వర్యంలో ఆర్మ్ స్ట్రాంగ్ చిత్ర పటానికి పూల మాలలతో నివాళి అర్పించడం జరిగింది. ఈ సంధర్భంగా శివరాజ్ మాట్లాడుతు శుక్రవారం తమిళనాడు రాష్ట్రంలో తన ఇంట్లో కార్యకర్తలతో చర్చిస్తుండగా అకస్మాత్తుగా ఇంట్లోకి చొరబడి కత్తులతో ఆరుగురు వ్యక్తులు పాశవికంగా నరికి చంపారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పార్టీకి చెందిన రాష్ట్ర అధ్యక్షుల ప్రాణాలకే రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం లో బీజేపీ తమిళనాడులోని డి.ఎమ్.కే ప్రభుత్వం నైతిక భాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ హత్యా విషయమై నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని దీని వెనుక ఎవరు ఉన్నారో నిగ్గుతేల్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ను డిమాండు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బి.ఎస్.పి అన్ని రాష్ట్రాల అధ్యక్షులకు 1o1 గన్ మెన్స్ ను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఆర్మ్ స్ట్రాంగ్ మృత దేహానికి నివాళులు అర్పించడం కోసం బీఎస్పీ అధినేత్రి మాయావతి రేపు చెన్నై వెళ్లనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి జిల్లా ఇంన్చార్జి విజయకాంత్, జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, జిల్లా కార్యదర్శి గుగులోత్ నరేష్ నాయక్, కోశాధికారి తప్పేట్ల చాణక్య, అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజు, ఆరేపెల్లి రాంబాబు తదతరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్, గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం నిర్వహించిన

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్





మానుకోట జిల్లా /జులై(6) (గౌతమ్ న్యూస్): శ్రీ చైతన్య విద్యా సంస్థలు వారు ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా జూన్, జూలై ప్రోగ్రామ్ థీమ్ "గ్రీన్ ఇండియా మిషన్" కింద మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని అలాగే విద్యార్థులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. శ్రీ చైతన్య స్కూల్ వారు చేపడుతున్న ఒక మంచి కార్యక్రమం అని అభినందిస్తూ, మొక్కలు నాటడం వలన ప్రకృతి చల్లగా ఉండి, వర్షాలు బాగా కురిస్తే, భూమి వేడి ఎక్కకుండా, ఎండాకాలంలో కూడా ప్రశాంతంగా ఉండవచ్చు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, డౌలాగర్ శంకర్, అంబాల శివకుమార్, ప్రిన్సిపాల్ భార్గవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మెట్ పల్లి/జులై(6) (గౌతమ్ న్యూస్): శుక్రవారం రోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో బండలింగాపూర్-వెల్లుల్ల గ్రామాల మధ్యలో పూదరి గణేష్, 50 సంవత్సరాల వయసు గ్రామం: బండలింగాపూర్ అను నతడు తన యొక్క మోటార్ సైకిల్ పై బండలింగాపూర్ నుండి వెల్లుళ్లకు వెళుచుండగా తనకు ఎదురుగా వస్తున్న శాంత్రో కారు డ్రైవరు తన కారును అతివేగముగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి బైక్ పై వస్తున్న పూదరి గణేష్ కు టక్కరివ్వడం వల్ల గణేష్ కు బలమైన గాయాలు తగిలి రోడ్డుపై పడి ఉండగా చుట్టుపక్కల ఉన్న వాళ్ళు చూసి 108 కు ఫోన్ చేయగా 108 లో గణేశుని హాస్పిటల్ కి తీసుకువెళుచుండగా మార్గమధ్యంలో చనిపోయినాడు అని తన యొక్క కుమారుడు పూదరి వినోద్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, ఎఫ్ఐఆర్ నమోదు చేసి మెట్టుపల్లి సిఐ సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గణేష్ మృతదేహానికి శవపరీక్ష చేయించి మృతుడు గణేష్ యొక్క మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినారని మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపినారు. మృతునికి టక్కరించిన సాంత్రో కార్ డ్రైవరు తన కారుతో సహా అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపి, అట్టి పారిపోయిన వ్యక్తిని సిఐ అదుపులోకి తీసుకొని తదుపరి చర్య నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తామని తెలిపినారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు

## కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నూరి విజయలక్ష్మి



మానుకోట జిల్లా /జులై(6) (గౌతమ్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న అభివృద్ధి పథంలో అభయస్థం 6 గ్యారంటీల అమలు తీరంలో అతివేగంగా ప్రణాళికాబద్ధంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరు గ్యారెంటీలని నిర్వహించడం, ఇప్పుడు పేద ప్రజలకు చిరకాల వంచగా ఉన్న తెల్ల రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ప్రకటించటం ఇప్పటికి ఆరోగ్యశ్రీ కార్డుని 10 లక్షలకు పెంచి, మహిళలకు ఉచిత బస్సుని కూడా అందించడం ఇవన్నీ కూడా చూస్తుంటే రానున్న రోజుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొట్టమొదటి స్థానంలో తీసుకెళ్తారని మేమంతా కూడా మనసు పూర్తిగా అభయసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ అలాగే మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, అలాగే ఎంపీ బలరాం నాయక్, ఇన్చార్జి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వరరావు కి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్న అలాగే మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాం.

# నాటి ఎమ్మెల్యే నిర్వాహకంతో కుంటపడిన అభివృద్ధి

## మున్సిపల్ చైర్మన్ చోద్యం, జాడా లేని కాంట్రాక్టర్ లు

## సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి



మానుకోట జిల్లా /జులై(6) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా నాటి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నిర్వాకం, ప్రస్తుత బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ చోద్యం, జాడా లేని కాంట్రాక్టర్ ల వల్లే 2 ఏండ్లుగా పడకేసిన పత్తిపాక ప్రధాన రోడ్డు దుస్థితిపై సిపిఐ నిరసన, ఆందోళన చేశారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల స్వార్థ స్వప్రయోజన చర్యల వల్లే ఈ దుస్థితి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, పురం భాగ్య, నక్క నాగార్జున, మంద శంకర్, తండా శ్రీనాథ్, సిలువేరు వికాస్, దూర ఉపేందర్, గుంటోజు రమేష్ పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ రిలే దీక్షలు

## దీక్షలకు సంఘీభావం తెలిపిన మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు.



కొత్తగూడెం/జులై(6) (గౌతమ్ న్యూస్): సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ బొగ్గు బ్లాక్ ల వేలాన్ని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఏఐటీయూసీ నాయకుల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని వ్యక్తం చేసిన మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య జిల్లా నాయకులు బరిగెల భూపేష్, కొత్తూరు మదనయ్య,ఇండిగపల్లి శంకర్, మాటేటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సంఘం ( ఎల్ హెచ్ పియస్)

## రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్



హనుమకొండ/జులై(6) (గౌతమ్ న్యూస్): లంబాడా హక్కుల పోరాట సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజ్మీరా వెంకట్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ కేంద్రం లో జూలై 13,14 తేదీలలో లంబాడీల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ క్లాసులకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలందరూ పాల్గొంటున్నారని తెలిపారు. ప్రధానంగా లంబాడీల గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని చేర్చాలని, అదేవిధంగా మా తండాలో మా రాజ్యం రావాలని గత 25 సంవత్సరాల ఎల్ హెచ్ పి యస్ సుదీర్ఘ పోరాటం ఫలితంగా తండాలు గ్రామపంచాయతీలుగా సాధించుకున్నామని , అదే పోరాటస్ఫూర్తితో గోర్ బొలిని కూడా రాజ్యాంగంలోకి చేర్పించేదాకా పోరాటం ఆపేదే లేదన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని , నిరుద్యోగ భృతిని తక్షణమే ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని, ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, దేశంలో ఎస్సీ, ఎస్టీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. లంబాడీల రాజ్యాధికారం దిశగా పోరాడాలని , అందుకోసమే లంబాడీలకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాదవత్ భాస్కర్ నాయక్ .మోహన్ నాయక్.శ్రీను నాయక్. లాలు నాయక్ శ్రీకాంత్ స్వామి నాయక్ పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో అక్రమ డిప్యూటేషన్ లను వెంటనే రద్దు చేయాలి



హనుమకొండ /జులై(6) (గౌతమ్ న్యూస్): ఏళ్ల తరబడి ఉన్న ( లాంగ్ స్టాండింగ్) హెచ్‌డబ్ల్యూఓ లను అధికారులను బదిలీ తో పాటు ఫీజికల్ హ్యాండీక్యాప్డ్ సర్టిఫికెట్ లను పూర్తి స్థాయి లో తనఖీ చేయాలని పాత వరంగల్ పరిధిలో ఉన్న డిప్యూటేషన్లను రద్దు చేసి లాంగ్ స్టాండింగ్ ఉన్న హెచ్‌డబ్ల్యూఓ, డిటిడిఓ ఆఫీస్ లో ఏళ్ల తరబడి పాతుకూ పోయిన అధికారులను బదిలీ చేయాలని శనివారం ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ సునిల్ నాయక్ తెలిపారు. అనంతరం సునీల్ నాయక్ మాట్లాడుతూ వరంగల్, హనంకొండ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు డిప్యూటేషన్లు ఇచ్చి వార్డెన్ల్ గా నియమించి విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను అక్రమ డిప్యూటీషన్ ల తోటి విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని అన్నారు. విద్యా సంవత్సరం పూర్తి అయిన కూడా డిప్యూటేషన్ లు రద్దు చేయకుండా కొనసాగిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ఒకొక్కరికి రెండు లేదా మూడు హాస్టల్ లను కేటాయించి జిల్లా సంబంధిత అధికారులు అవినీతికి ప్రోత్సహించే విధంగా కొనసాగిస్తున్నారని గత 13 సంవత్సరంలుగా ఒక్క ఆఫీస్ లోనే డ్యూటీ చేస్తున్నా వాళ్లను ఇప్పటికైనా బదిలీ చేసి, అక్రమ డిప్యూటేషన్లు రద్దు చెయ్యాలని కోరారు. ఏళ్ల తరబడి ఉన్న హెచ్‌డబ్ల్యూఓ లు, ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ సర్టిఫికెట్ లేకున్నా దొంగ సర్టిఫికెట్ లను అడ్డం పెట్టి బదిలీ కాకుండ ప్రయత్నం చేస్తున్న సంబంధిత ఆఫీసర్ లను, గిరిజన సంక్షేమ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని, పేద విద్యార్థుల చదువులకు న్యాయం చేయాలని అన్నారు. స్కూల్స్, కాలేజీ లు మొదలై ఇప్పటికే నెల రోజులు కావస్తున్నందున పై అధికారుల పై పి.ఓ, కలెక్టర్, డిటిడిఓ లు కలిపించుకొని వెంటనే డెప్యూటేషన్ రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే ఐటిడిఎ పి. ఓ, జిల్లాల కలెక్టర్లను కలిసి మెమోరాండం ఇస్తామని, తదుపరి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# కడప రిమ్స్‌లో వైసీపీ నాయకుడిని పరామర్శించిన జగన్



చెడు సంప్రదాయాలకు చంద్రబాబు బీజం వేస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. వెంపల్లిలో టీడీపీ వర్గాల చేతిలో గాయపడిన వైసీపీ నాయకుడిని కడప రిమ్స్ ఆస్పత్రిలో జగన్ పరామర్శించారు. వైసీపీకి ఓటు వేశారన్న కారణంతో దాడి చేయడం సరైంది కాదన్నారు జగన్. పులివెందులలో ఎన్నడూ ఇలాంటి సాంప్రదాయం లేదన్నారు. చంద్రబాబు ఏం సాధించాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. నాయకులలా ఉండి ఇలాంటివి ప్రోత్సహించకూడదని హితవు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా అరాచకాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు మాజీ సీఎం జగన్.

## ఏపీ, తెలంగాణ విభజన అంశాలపై చర్చించాల్సిన అంశాలను సిద్ధం చేసుకున్న ఏపీ సీఎం..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో అధికారులతో భేటీ ముగిసింది. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల సీఎంలతో చర్చించాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు.ఏపీ, తెలంగాణ విభజన అంశాలపై చర్చించాల్సిన అంశాలను సీఎం చంద్రబాబు సిద్ధం చేసుకున్నారు. సాయంత్రం 5:30 గంటల తరువాత సీఎం చంద్రబాబు ప్రజాభవన్ బయలుదేరనున్నారు. సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ ప్రజాభవన్ వేదికగా తెలుగు రాష్ట్రాల సీఎంలు సమావేశం కానున్నారు. సుదీర్ఘ కాలంగా రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగనుంది. షెడ్యూల్ 9, 10 లో ఉన్న ప్రభుత్వ సంస్థల ఆస్తుల పై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఏపీ తరుపున చంద్రబాబుతో పాటు ఏపీ మంత్రులు అనగాని సత్యప్రసాద్, జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేశ్ పాల్గొననున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు ఈ చర్చల్లో పాల్గొంటారు. ప్రజాభావన్?లో సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ముఖ్యమంత్రుల సమావేశం కొనసాగనుంది. సీఎంల మీటింగ్ అనంతరం డిన్నర్ ఉండనుంది.

## యూకే కొత్త ప్రధాని క్లైర్ స్టార్‌మన్‌కి అభినందనలు తెలిపిన మోడీ..




యునైటెడ్ కింగ్‌డమ్(యూకే) సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ, అధికార రిషి సునాక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీని చిత్తుగా ఓడించింది. యూకే ప్రజలు లేబర్ పార్టీకి గణనీయమైన అధికారాన్ని కట్టబెట్టారు. కొత్త ప్రధానిగా క్లైర్ స్టార్‌మన్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్రమోడీ, యూకేకి కాబోతున్న పీఎం క్లైర్ స్టార్‌మన్‌తో శనివారం మాట్లాడారు. విజయం పట్ల ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఇరు దేశాలకు లాభదాయకమైన భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా కుదుర్చుకునేందుకు కృషి చేయాలని ఇరువురు నేతలు అంగీకరించారు. ఇరువురు నేతలు భారత్, బ్రిటన్ మధ్య ఉన్న చారిత్రాత్మక సంబంధాలను గుర్తు చేసుకున్నారని, దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్చించారని ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది. యూకే సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధిలో భారతీయ కమ్యూనిటీ సహకారాన్ని అభినందిస్తూనే, సన్నిహిత సంబంధాలను ప్రోత్సహించాలని ఇరువురు అంగీకరించారు. మోడీ, స్టార్‌మన్‌ని భారత్‌లో పర్యటించాలని ఆహ్వానించారని ప్రకటన తెలిపింది.

## ఇద్దరు ముఖ్యమంత్రులు భేటీ అవడం మంచి పరిణామమే..



తెలుగు రాష్ట్రాల సీఎం ల భేటీ పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీ అవడం మంచి పరిణామమేనని, విభజన సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్నారు ఈటల రాజేందర్. ఉద్యోగుల విభజన అంశం ఇంకా కొలిక్కి రాలేదని, రెండు రాష్ట్రాల కు అవసరం అయ్యే విదంగా చర్చలు జరిగాలన్నారు ఈటల. మేము ఉద్యమ సమయంలో కూడా ఇదే విషయం చెప్పామన్నారు. అంతకు ముందు జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్ల మధ్య చోటుచేసుకున్న ఘర్షణపై ఈటల రాజేందర్ రియాక్ట్ అయ్యారు. ప్రజా సమస్యలపై నిలదీస్తుంటే వాళ్లే అకారణంగా మా మహిళా కార్పొరేటర్లపై దౌర్జన్యం చేశారని ఆరోపించారు. ఇవాళ కౌన్సిల్ మీటింగ్ అనంతరం ఈటల మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయాలు, పదవులపై ఉన్న ధ్యాస ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని మండిపడ్డారు. దీనికి ఇవాళ కౌన్సిల్‌లో జరిగిన ఘటనే నిదర్శనమని చెప్పారు. గత బీఆర్ఎస్ హయాంలో జరిగినట్లుగానే ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కాంగ్రెస్ తుంగలోకి తొక్కుతోందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీ కూడా ఇదే తరహాలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేసి ప్రజాగ్రహానికి గురైందని, కాంగ్రెస్ కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు ఈటల.

## ప్రాణాంతక "మెదడును తినే అమీబా" ..
# కేరళలో 4వ కేసు నమోదు..



కేరళ రాష్ట్రాన్ని అరుదైన ప్రాణాంతక "మెదడును తినే అమీబా" ఇన్ఫెక్షన్ భయపెడుతోంది. కలుషిత నీటిలో ప్రత్యక్ష సంబంధం ద్వారా ఈ అమీబా ముక్కు ద్వారా మానవ శరీరంలోకి చేరి చివరకు ప్రాణాలను తీస్తుంది. నేగ్లేరియా ఫౌలేరీ అనే అమీబా వల్ల "అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్" అనే ఇన్ఫెక్షన్ సోకుతుంది. దీనిని మెదడును తినే అమీబాగా వ్యవహరిస్తుంటారు. కోజికోడ్ జిల్లాలోని పయోలి ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల బాలుడు ప్రస్తుతం ఈ వ్యాధితో పోరాడుతున్నాడు. అతడికి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మే నెల తర్వాత నుంచి కేరళలో ఇది నాలుగో కేసు. ఇప్పటికే ఈ వ్యాధి సోకిన ముగ్గురు పిల్లలు మరణించారు. తాజా కేసులో బాలుడు జూలై 1న ఆస్పత్రిలో చేరినట్లు వైద్యులు చెప్పారు. అతని పరిస్థితి మెరుగవుతోందని వైద్యులు వెల్లడించారు. వ్యాధిని త్వరగా గుర్తించడంతో, విదేశాల నుంచి తీసుకువచ్చిన మందులతో సహా చికిత్సను వెంటనే ప్రారంభించినట్లు చెప్పారు. అంతకుముందు బుధవారం కోజికోడ్‌లో ఈ ఇన్ఫెక్షన్ బారిన బరి 14 ఏళ్ల బాలుడు మరణించారు. అంతకు ముందు మలప్పురానికి చెందిన ఐదేళ్ల బాలిక, కన్నూర్‌కి చెందిన 13 ఏళ్ల బాలిక మే, జూన్ నెలల్లో మరణించారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నిర్వహించిన సమావేశంలో అపరిశుభ్రమైన నీటి ప్రదేశాలలో స్నానం చేయకూడదని, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండటానికి అనేక సూచనలు చేశారు. స్విమ్మింగ్ పూల్స్, చెరువుల్లో క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. అమీబా ఇన్ఫెక్షన్ రాకుండా ముక్కులకు క్లిప్‌లు ఉపయోగించాలని సూచించారు.

## ప్రధాని మోడీ అయోధ్య నుంచి పోటీ చేస్తే..
# పొలిటికల్ కెరీర్ ముగిసేది..



కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోడీ టార్గెట్‌గా మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో ఈ రోజు ఆయన కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలతో సమావేశమయ్యారు. ప్రధాని లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్య నుంచి పోటీ చేయాలనుకున్నారని, అయితే బీజేపీ సర్వే చేసి పరిస్థితి బాగా లేదని చెప్పడంతో ఆయన పోటీ చేయలేదని శనివారం అన్నారు. అహ్మదాబాద్‌లో పార్టీ నేతల్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. "అయోధ్యలో మేము ఓడించాము, బీజేపీ కంచుకోటలో ఆ పార్టీని కాంగ్రెస్ ఓడిస్తుంది" అని అన్నారు. అయోధ్య నుంచి ప్రధాని మోడీ పోటీ చేసుంటే ఆయన పొలిటికల్ కెరీర్ ముగిసేదని చెప్పారు. ప్రధాని మోడీకి దేవుడితో ప్రత్యక్ష సంబంధం ఉందని చెప్పారని, అలాంటప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్యలో బీజేపీ ఎందుకు ఓడిపోయిందని రాహుల్ ప్రశ్నించారు. రామ మందిర నిర్మాణం జరిగిన కొన్ని నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్య ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ స్థానంలో బీజేపీ ఓడిపోయింది. సమాజ్ వాదీ పార్టీకి చెందిన అవధేష్ ప్రసాద్ చేతిలో బీజేపీ నేతని ఓడించారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ఎయిర్‌పోర్టు, ఇతర అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు నష్టపరిహారం అందకపోవడంతోనే బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు వచ్చాయని తేలింది.

# బ్రిటన్ ఎన్నికల్లో భారతీయం

## రికార్డు స్థాయిలో 28 మంది బ్రిటిష్ ఇండియన్ల గెలుపు



లండన్: భారతీయమూలాలున్న వ్యక్తులు బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి విదేశంలోనూ తమ సత్తా చాటారు. శుక్రవారం వెల్లడైన ఫలితాల్లో 28 మంది భారతీయసంతతి నేతలు విజయం సాధించారు. కన్జర్వేటివ్ పార్టీ ఓడినా మాజీ ప్రధాని, భారతీయ మూలాలున్న రిషిసునాక్ తన రిచ్‌మండ్ నార్త్ అలెర్టాన్ నియోజకవర్గంలో గెలిచారు. ఈసారి అన్ని పార్టీల తరఫున 107 మంది బ్రిటిష్ ఇండియన్లు బరిలో దిగగా 28 మంది గెలిచారు! ఇవి రెండూ రికార్డులే. కేరళ నుంచి పంజాబ్‌దాకా పలు రాష్ట్రాల నుంచి వలసవచ్చిన భారతీయ సంతతి వ్యక్తులు ఎక్కువగా ఎన్నికల్లో పోటీచేశారు. విజేతల్లో ఎక్కువ మంది లేబర్ పార్టీ అభ్యర్థులు కావడం విశేషం!

### గెలిచిన మహిళా మంత్రులు

కన్జర్వేటివ్ పార్టీ నేతలు, మాజీ హోం శాఖ మహిళా మంత్రులు సుయెల్లా బ్రేవర్‌మ్యాన్, ప్రీతిపటేల్ గెలిచారు. ఎసెక్స్ పరిధిలోని వీథమ్ నియోజకవర్గంలో ప్రీతి, ఫేర్‌హామ్ వాటరలూవిల్లే నియోజకవర్గంలో బ్రేవర్‌మ్యాన్ విజయం సాధించారు. లీసెస్టర్‌లో పుట్టిపెరిగిన శివానీ రాజా కన్జర్వేటివ్ అభ్యర్థినిగా లీసెస్టర్ ఈస్ట్ స్థానంలో గెలిచారు. పంజాబ్ నుంచి వలసవచ్చిన గగన్ మోహేంద్ర కన్జర్వేటివ్ నేతగా మరోసారి హార్ట్‌ఫోర్డ్‌షైర్ నుంచి జయకేతనం ఎగరేశారు. ఈయన తాత బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో పనిచేశారు. గోవా నుంచి వలసవచ్చిన క్లెయిర్ కాటిన్హో కన్జర్వేటివ్ నాయకురాలిగా ఈస్ట్ సర్రే నుంచి విజయం సాధించారు. 12 ఏళ్ల వయసులో కుటుంబంతో కలిసి బ్రిటన్‌కు వలసవచ్చిన కనిష్క నారాయణ్ లేబర్ పార్టీ నేతగా బరిలో దిగి వేల్స్ స్థానంలో గెలిచారు. ఈయన గతంలో ప్రభుత్వ ఉద్యోగిగా డేవిడ్ కామెరూన్, లిజ్ ట్రస్ ప్రభుత్వాల్లో పనిచేశారు. 13 ఏళ్లుగా ఎంపీగా కొనసాగుతున్న లేబర్ పార్టీ నాయకురాలు సీమా మల్హోత్రా ఫెల్తామ్ హీస్టన్ నుంచి గెలిచారు. గోవా మూలాలున్న లేబర్ నేత వలేరీ వజ్ మరోసారి వాల్‌సేల్ బ్లాక్స్‌విచ్ నుంచి విజయం సాధించారు. పంజాబీ సిక్కు కుటుంబానికి చెందిన నాదియా ఎడిత్ విట్టోమే లేబర్ పార్టీ తరఫున నాటింగ్‌హామ్ ఈస్ట్ నుంచి గెలుపొందారు. 2019లో 23 ఏళ్లవయసులోనే ఎంపీగా గెలిచిన అతిపిన్న వయస్కురాలిగా రికార్డ్ నెలకొల్పారు. సిక్కు నాయకురాలు, లేబర్ పార్టీ నేత అయిన ప్రీతి కౌర్ గిల్ మరోసారి బర్మింగ్‌హామ్ ఎడ్జ్‌బాస్టన్ నుంచి గెలిచారు. పార్లమెంట్‌లో తొలి సిక్కు మహిళా ఎంపీగా నాడు చరిత్ర సృష్టించారు. బ్యాగీ శంకర్ (డర్బీ సౌత్), హర్‌ప్రీత్ ఉప్పల్ (హడర్స్‌ఫీల్డ్), సోనియా కుమార్ (డడ్లే) తదితరులూ విజయం సాధించారు.


# చైనా తీరు మారాలి!



ఆవిర్భవించిన నాటి లక్ష్యాలు విడిచి చాన్నాళ్లుగా దారీ తెన్నూ లేకుండా మిగిలిపోయిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) రెండు రోజుల శిఖరాగ్ర సదస్సు కజఖ్‌స్తాన్‌లోని ఆస్తానాలో గురువారం ముగిసింది. ఈ సదస్సువల్ల ఇతరత్రా పెద్ద ప్రయోజనం లేకపోవచ్చుగానీ మనతోవున్న సరిహద్దు సమస్యను నాలుగేళ్లుగా దాటవేస్తున్న చైనాతో మన విదేశాంగమంత్రి జైశంకర్ భేటీ కావటం ఉన్నంతలో జరిగిన మేలు. వాస్తవానికి ఈ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కావాల్సివుండగా ఆయన బదులు విదేశాంగ మంత్రి వెళ్లారు. ప్రధాని ప్రసంగాన్ని చదివి వినిపించారు. మోదీ గైర్హాజరు ఆ సంస్థనుంచి భారత్ దూరం జరగటానికి సంకేతమనీ, అమెరికా ఒత్తిడే ఇందుకు కారణమనీ చైనా అనుకూల మీడియా ప్రచారం చేసుకుంది. నిరుడు భారత్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఎస్‌సీఓ శిఖరాగ్ర సదస్సు జరిగినప్పుడు కూడా ఇలాంటి భాష్యాలే చెప్పారు. చైనాతో నేరుగా సమావేశం కావటం ఇష్టం లేకే ఈ లాంఛనం పూర్తిచేసిందని ఆ భాష్యాల సారాంశం. నిజమే... ప్రపంచంలో 40 శాతం జనాభాతో, ప్రపంచ జీడీపీలో 23 లక్షల కోట్ల మేర వాటాతో ఉన్న దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్‌సీఓను విస్మరించటం మంచిది కాదు. కానీ ఆ సంస్థ ఆరంభ కాలంనాటి లక్ష్యాలను గుర్తుంచుకుందా? వాటికి అనుగుణంగా పనిచేస్తున్నదా అంటే లేదనే చెప్పాలి. వర్తక, వాణిజ్యాల్లో దాని ముద్ర లేకపోలేదు. అయితే ఆ సంస్థ పరిధిలోని ప్రాంతాల్లో ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా వగైరా పోకడల గురించి అది సక్రమంగా పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. మోదీ ప్రసంగంలో ఈ సమస్యలే ప్రధానంగా ప్రస్తావనకొచ్చాయి. 1996లో షాంఘై ఫైవ్‌గా ఏర్పడ్డ బృందంలో చైనా, రష్యా, కజఖ్‌స్తాన్, కిర్గిజిస్తాన్, తజికిస్తాన్‌లున్నాయి. 1991లో సోవియెట్ యూనియన్ కుప్పకూలాక ఆ ప్రాంతంలో తెగల ఘర్షణలు పెచ్చుమీరటంతో భద్రతాపరమైన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడానికి ఈ బృందం ఆవిర్భవించింది. అంతర్జాతీయ సంస్థగా మలచాలన్న లక్ష్యంతో 2001లో దీన్ని ఎస్‌సీఓగా మార్చారు. మన దేశానికి సభ్యత్వం ఇవ్వాలన్న రష్యా ప్రతిపాదనను అంగీకరిస్తూనే 2017లో తనకు అనుకూలంగా ఉన్న పాకిస్తాన్‌ను ఇందులో చేర్చింది చైనాయే. కానీ ఉగ్రవాదులకు సాయం చేస్తున్నట్టు వెల్లడై అనేకసార్లు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల అభిశంసనకు గురైన పాక్‌ను దారి మార్చుకోవాలని చెప్పటంలో చైనా విఫలమైంది. అలాగే పాకిస్తాన్‌లో తలదాచుకున్న ఉగ్రవాదుల జాబితాను మన ప్రతిపాదన పర్యవసానంగా భద్రతామండలి చర్యలు తీసుకుంటున్న తరుణంలో చైనా గండికొట్టింది. సరిగదా తన బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బీఆర్ఐ)ను పాకిస్తాన్ అధీనంలోవున్న ఆక్రమిత కశ్మీర్ గుండా వెళ్లేలా రూపొందించింది. అందుకే 2018లో ఎస్‌సీఓలో బీఆర్ఐను అందరూ అంగీకరించినా మన దేశం వ్యతిరేకించాల్సి వచ్చింది. నిరుడు జరిగిన ఆన్‌లైన్ సదస్సులో కూడా మన దేశం బీఆర్ఐ గురించిన పేరా తొలగిస్తే తప్ప ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేది లేదని చెప్పింది. ఆ సంగతలావుంచి ఎస్‌సీఓను అమెరికా, పాశ్చాత్య దేశాల నేతృత్వంలోని సంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలనుకుంటున్న చైనా అందుకు అనుగుణమైన నడవడి కనబరచవద్దా? వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వద్ద భారీగా సైన్యాన్ని మోహరించి దురాక్రమణకు పాల్పడినప్పుడు ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. 2020లో ఘర్షణలు చెలరేగాక భారత్, చైనాల సైనికాధికారుల స్థాయిలో 20 సార్లు, దౌత్యస్థాయిలో 13 రౌండ్ల చర్చలు జరిగాక ప్యాంగాంగ్ సో సహా అయిదు చోట్ల ఇరు దేశాల సైన్యాలూ వెనక్కి తగ్గటానికి అంగీకరించాయి. తూర్పు లద్దాఖ్‌లోని ప్రాంతాల్లో పరిస్థితి మారలేదు. దీన్ని పక్కనబెట్టి ఇరు దేశాల సంబంధాలూ సాధారణ స్థితికి తీసుకురావాలని చైనా కోరుతోంది. కానీ అక్కడ 2020 ఏప్రిల్ నాటి స్థితికి చైనా సిద్ధపడితేనే అది అసాధ్యమన్నది మన దేశం వాదన. మన సరిహద్దుకు సమీపంగా ఈ నాలుగేళ్లలో చైనా 600 'సంపన్న గ్రామాల'ను నిర్మించింది. మన దేశం కూడా అరుణాచల్‌లో 60 గ్రామాలు నిర్మిస్తోంది. ముమ్మందు అరుణాచల్, హిమాచల్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, సిక్కింలలో ఇలాంటివి 3,000 గ్రామాలు నిర్మించాలన్నది మన దేశం లక్ష్యం. ఇదిగాక అమెరికన్ కాంగ్రెస్ ప్రతినిధి బృందం దలైలామాను కలవడానికి మన దేశం అంగీకరించటం, దక్షిణ చైనా సముద్రంలో చైనాతో ఫిలిప్పీన్స్‌కు వచ్చిన తగాదాలో ఫిలిప్పీన్స్‌ను సమర్థించటం చైనాకు కంటగింపుగా ఉంది. అటు చైనా మనతో స్నేహసంబంధాలున్న హిందూ మహాసముద్ర ప్రాంత దేశాలను దువ్వుతూ మనకు వ్యతిరేకంగా కూడగడుతోంది. ఈ నేపథ్యంలో ఎల్ఏసీ సమస్యపై భారత్‌తో చర్చించి, దాన్ని త్వరగా పరిష్కరించుకోవాలన్న జ్ఞానం చైనాకు ఉండాలి. అసలు ఎల్ఏసీ మ్యాప్‌లను ఇచ్చిపుచ్చుకుందామన్న మన ప్రతిపాదనకే అది జవాబివ్వటం లేదు. ఆ పని చేస్తే తన పాపం బద్దలవుతుందని దాని భయం. వర్తక వాణిజ్యాలు ముమ్మరంగా పెరిగేలా, కట్టుదిట్టమైన భద్రత ఉండేలా ఎస్‌సీఓను తీర్చిదిద్దుతామని మాటల్లో చెబుతూనే అతి పెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను విస్మరించటం ఏ రకంగా చూసినా చైనాకు తోడ్పడదు. పొరుగుతో సఖ్యతకు రాలేని దేశం ఇటువంటి సంస్థల అభ్యున్నతికి ఏమాత్రం పాటుపడగలదన్న ప్రశ్నలు అందరిలోనూ తలెత్తుతాయి. అందువల్లే మళ్లీ చర్చల పునరుద్ధరణకు చైనా చొరవ తీసుకోవాలి. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ, జైశంకర్‌ల మధ్య జరిగిన భేటీ ఆ దిశగా తోడ్పడితే మంచిదే. సమస్య పరిష్కారానికి ఇరు దేశాలూ చిత్తశుద్ధితో ప్రయత్నించి సఫలమైతేనే ఎస్‌సీఓ వంటి సంస్థల నిజమైన లక్ష్యాలు నెరవేరతాయి.

# నీట్-యూజీ కౌన్సెలింగ్‌పై అయోమయం!

## కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్న కేంద్రం
## ఇప్పటివరకూ కనీసం షెడ్యూల్ విడుదల చేయని ఎంసీసీ
## మరోవైపు రాష్ట్ర స్థాయి ర్యాంకులు వెలువడని పరిస్థితి
## కౌన్సెలింగ్ ఆలస్యం.. ఆందోళనలో విద్యార్థులు



హైదరాబాద్: ఎంబీబీఎస్, బీడీ ఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వ హించే యూజీ నీట్-2024 అడ్మిషన్ కౌన్సెలింగ్‌పై విద్యార్థుల్లో తీవ్ర అయో మయం నెలకొంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) మే 5వ తేదీన ఈ పరీక్షను నిర్వహించగా.. జూన్ 4వ తేదీన ఫలితాలను ప్రకటించింది. ఆ తర్వాత గ్రేస్ మార్కుల వ్యవహారంపై తీవ్ర దుమారం రేగడంతో ఆయా అభ్యర్థులకు తిరిగి జూన్ 23న పరీక్ష నిర్వహించారు. ఆ తర్వాత జూన్ 30న ఎన్‌టీఏ తుది ఫలితాలను ప్రకటించింది. మరోవైపు జూలై 6వ తేదీ (శనివారం) నుంచి ప్రవేశాల కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఈ క్రమంలో విద్యార్థులంతా కౌన్సెలింగ్‌కు సన్నద్ధమయ్యారు. కానీ ఇప్పటివరకు మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) యూజీ నీట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించలేదు. కేంద్రం ప్రకటించిన తేదీ సమీపించినా షెడ్యూల్ జాడలేకపోవడంతో కౌన్సెలింగ్‌పై సందిగ్ధం నెలకొంది. మరోవైపు విద్యార్థుల్లో రోజురోజుకూ ఆందోళన తీవ్రమవుతోంది.

### తరగతుల ప్రారంభం మరింత జాప్యం..

యూజీ నీట్ పరీక్ష మే మొదటి వారంలోనే నిర్వహించడంతో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియ జూన్ నెల మూడో వారం నాటికి ప్రారంభమవుతుందని తొలుత అంచనాలు వెలువడ్డాయి. కానీ ఫలితాల విడుదల.. ఆ తర్వాత నెలకొన్న పరిస్థితులతో కేంద్ర ప్రభుత్వం కలగజేసుకుని జూలై 6వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. యూజీ నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియను ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహిస్తే అన్ని కేటగిరీల్లో సీట్ల భర్తీకి కనీసం నెలన్నర సమయం పడుతుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జూలై 6వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైతే ఆగస్టు మూడో వారం నాటికి తరగతులు ప్రారంభమయ్యే అవకాశం ఉండేది. కానీ ఇప్పటివరకు కౌన్సెలింగ్ షెడ్యూల్ వెలువడకపోవడంతో ఈ ఏడాది తరగతుల ప్రారంభం మరింత ఆలస్యమయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు.

కోవిడ్-19 సమయంలో నీట్ అడ్మిషన్ల ప్రక్రియలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. దీంతో 2020 ఏడాదిలో ప్రవేశాల ప్రక్రియ దాదాపు డిసెంబర్ వరకు సాగింది. ఆ అంతరాన్ని తొలగించేందుకు నాలుగేళ్లుగా ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. అప్పటినుంచి ఎంబీబీఎస్ విద్యార్థులకు సెలవులు తగ్గించడం.. తరగతుల నిర్వహణకు ఎక్కువ సమయం కేటాయించడం తదితర అంశాలతో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోంది.

### మానసిక ఒత్తిడిలో నీట్ విద్యార్థులు


మరోవైపు యూజీ నీట్-2024 పరీక్షను మరోమారు నిర్వహించాలనే ఆందోళనలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? ఇప్పుడు వెలువడిన ఫలితాల ఆధారంగానే అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందా? లేక కొత్తగా పరీక్ష నిర్వహిస్తారా? అనే అంశంపై స్పష్టత లేదు. ఈ అస్పష్టమైన పరిస్థితి విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈసారి నీట్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించినప్పటికీ ఆయా విద్యార్థులకు ర్యాంకులు లక్షల్లోకి ఎకబాకాయి. రాష్ట్రస్థాయి ర్యాంకులు వెలువడితే ఆమేరకు సీటు ఎక్కడ వస్తుందో అంచనా వేయొచ్చు. కానీ ఇప్పటివరకు రాష్ట్రస్థాయి ర్యాంకులు వెలువడకపోవడంతో విద్యార్థుల్లో ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది. సీటు రాకుంటే తమ పరిస్థితి ఏమిటని విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్నారు.

## మరో బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బీఐ.. కారణం ఇదే!




గత కొన్ని రోజులుగా ఆర్‌బీఐ, నియమాలను అతిక్రమించే బ్యాంకుల మీద కఠినంగా చర్యలు తీసుకుంటోంది. భారీ జరిమానాలు విధించడమే కాకుండా.. లైసెన్సులు సైతం రద్దు చేస్తోంది. ఇప్పటికే పలు బ్యాంకుల మీద కొరడా ఝుళిపించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజాగా వారణాసిలోని బెనారస్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్ క్యాన్సిల్ చేసింది. వారణాసిలోని బెనారస్ మర్కంటైల్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నందున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) దాని లైసెన్స్‌ను రద్దు చేసింది. లైసెన్స్ రద్దు చేసిన తరువాత ఉత్తరప్రదేశ్‌కు చెందిన కోఆపరేటివ్ కమీషనర్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ బ్యాంక్‌ను మూసివేయడానికి, లిక్విడేటర్‌ను నియమించడానికి ఉత్తర్వు జారీ చేయాలని ఆర్‌బీఐ కోరింది. బ్యాంక్ లైసెన్స్ క్యాన్సిల్ చేయడంతో డిపాజిటర్లు భయపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే డిపాజిటర్లు తమ డిపాజిట్ మొత్తాలను డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసిజీసి) నుంచి పొందుతారు. లిక్విడేషన్ తర్వాత, ప్రతి డిపాజిటర్ DICGC నుండి రూ. 5 లక్షల వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ మొత్తాన్ని స్వీకరించడానికి అర్హులు.

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలు ఇవి సిద్ధం చేసుకోండి




రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ప్రకటించిన పథకాలను అమలు చేయబోతోంది. అందులో ప్రధానమైంది మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. ప్రస్తుతం ఈ పథకం తెలంగాణతోపాటు కర్ణాటకలో కూడా అమలవుతోంది. ఈ పథకం అమల్లో సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసేందుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇటీవలే విశాఖపట్నంలో మాట్లాడుతూ నెలరోజుల్లో ఈ పథకాన్ని అమల్లోకి తేబోతున్నట్లు చెప్పారు. అధికారులు దీన్ని అధ్యయనం చేస్తున్నారని, త్వరలోనే నివేదిక వస్తుందని తెలిపారు. ఈ నెల మొదటివారంలో ఆయన ఈ ప్రకటన చేశారు. నెలరోజులంటే ఆగస్టులో అమలు చేసే అవకాశం ఉందని భావించవచ్చు. ఆర్టీసీ విలీనం ప్రభుత్వంలో సంపూర్ణంగా జరగలేదు. ఈ సమస్యను పరిష్కరిస్తూనే ఉచిత ప్రయాణాన్ని కూడా ప్రారంభించాల్సి ఉంది. అంతేకాకుండా త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోంది. వీటిని నడిపేందుకు డ్రైవర్ల శిక్షణ కోసం దాదాపు రూ.19 కోట్ల వరకు ప్రభుత్వం కేటాయించింది. ఈ పథకాన్ని మొదటగా విశాఖపట్నం నుంచే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు మహిళలు తమదగ్గర కొన్ని పత్రాలను తప్పనిసరిగా కలిగివుండాలి. ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు, కరెంటు బిల్లు, మహాశక్తి స్మార్ట్ కార్డు, అడ్రస్ ప్రూఫ్.. వీటిల్లో ఏదో ఒకటి కచ్చితంగా కలిగివుండాలి. ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఒక పోర్టల్ ను తయారుచేయబోతోంది. అది సిద్ధమయ్యాక మహిళలు పోర్టల్ లోకి ఎంటర్ అవ్వాలి. దరఖాస్తు ఫారాన్ని పూర్తిచేసి అవసరమైన పత్రాలను అప్ లోడ్ చేయాలి. ఈ ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలను త్వరలోనే ప్రభుత్వం విడుదల చేయబోతోంది.

## చంద్రబాబుకు జగన్ మరో హెచ్చరిక కార్యకర్తకు పరామర్శ..!!



ముఖ్యమంత్రి చంద్రాబాబుకు మాజీ సీఎం జగన్ మరోసారి హెచ్చరిక చేసారు. వైసీపీ శ్రేణుల పైన జరుగుతున్న దాడుల పై జగన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. తాజాగా టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడిన కార్యకర్తను కడప రిమ్స్ లో జగన్ పరామర్శించారు. నెల్లూరు జైలులో పిన్నెల్లిని పరామర్శించిన అనంరతం దాడుల పైన తీవ్రంగా స్పందించిన జగన్..ఇప్పుడు మరోసారి చంద్రబాబును ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబును మరోసారి హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మూడు రోజుల పర్యటన కోసం కడపకు వచ్చారు. తాజాగా వేంపల్లెలో సతీష్ రెడ్డి అనుచరుడు అజయ్ కుమార్ రెడ్డి పైన దాడి జరిగింది. రిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. కడప కు వచ్చిన జగన్ విమానాశ్రయం నుంచి రిమ్స్ కు వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శించారు. అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఆయనకు అందుతున్న చికిత్స గురించి ఆరా తీసారు. అక్కడే ఉన్న కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఆ తరువాత జగన్ మాట్లాడుతూ దాడులు ఆపకపోతే ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని సంప్రదాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాంది పలికారని జగన్ మండిపడ్డారు. దాడులు ఆపకపోతే భవిష్యత్ లో టీడీపీకి అదే తిప్పికొడుతుందని హెచ్చరించారు. వైసీపీకి ఓటు వేశారని అజయ్ పై దాడి చేసారని చెప్పుకొచ్చారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులు లేవన్నారు. చంద్రబాబు రాష్ట్రంలో భయానక వాతావరణం కు కారణంగా నిలుస్తున్నారన్నారు. అధికారం మారిన రోజున చంద్రబాబు చేసిన పాపాలు ఆయనకే చుట్టుకుంటాయని వ్యాఖ్యానించారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలతో పది శాతం ఓట్లు తగ్గాయని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు పైన శ్రద్ద పెట్టాలని జగన్ సూచించారు.ు

## భారత్ నుంచి ఆస్ట్రియా పర్యటిస్తోన్న మూడవ ప్రధానిగా మోడీ!



జూలై 8, 9 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోడీ రష్యాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో అధ్యక్షుడు పుతిన్‌తో పలు అంశాలపై చర్చించనున్నారు. రష్యా పర్యటన అనంతరం ప్రధాని మోడీ జూలై 9, 10 తేదీల్లో ఆస్ట్రియాలో పర్యటించనున్నారు. భారత్ నుంచి 41 ఏళ్ల తర్వాత ఆస్ట్రియాలో పర్యటించనున్న మూడవ ప్రధానిగా మోడీ నిలిచారు. ఆస్ట్రియా ఛాన్సలర్ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఈ పర్యటనకు వెళ్తున్నారు. ప్రధాని మోడీ ఆస్ట్రియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సమయంలో ఆస్ట్రియా అధ్యక్షుడిని కూడా కలుస్తారని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా వెల్లడించారు. ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్‌డెర్, ఛాన్సలర్ కార్ల్ నెహామర్‌తో ప్రధాని సమావేశమవుతారు. భారత, ఆస్ట్రియా వ్యాపారవేత్తలను ఉద్దేశించి మోడీ, ఆస్ట్రియా ఛాన్సలర్ ప్రసంగించనున్నారు. దీని తర్వాత ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలను పెంచేందుకు ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కూడా మాట్లాడనున్నారు. గతంలో ఇద్దరు ప్రధానులు గతంలో ఆస్ట్రియా పర్యటన విషయానికి వస్తే.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1971, 1983 సంవత్సరాల్లో ఈ దేశంలో పర్యటించారు. అలాగే, దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కూడా 1955లో ఈ దేశాన్ని సందర్శించారు. నవంబర్ 1999లో అప్పటి భారత రాష్ట్రపతి ఆర్‌కే నారాయణన్ ఆస్ట్రియాను సందర్శించారు. ఆ తర్వాత మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ 2011లో ఆ దేశంలో పర్యటించారు. 2014లో మోడీ ప్రధాని అయినప్పటి నుంచి ఆస్ట్రియాతో సత్సంబంధాలను కొనసాగిస్తున్నారు. తన మొదటి పదవీకాలంలో జూన్ 2, 2017న సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్ సందర్భంగా అప్పటి ఆస్ట్రియన్ ఛాన్సలర్ క్రిస్టియన్ కెర్న్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. నిజానికి, భారత్, ఆస్ట్రియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం నిరంతరం పెరుగుతూ వస్తోంది. ఆస్ట్రియా భారతదేశానికి యంత్రాలు, ఆటోమోటివ్ భాగాలు, రసాయనాలను ఎగుమతి చేస్తుంది. అలాగే, మన దేశం నుంచి ఆస్ట్రియాకు వస్త్రాలు, ఫార్మాస్యూటికల్స్, రసాయనాలను ఎగుమతి జరుగుతోంది. ఈ సమావేశం ద్వారా సాంకేతికత మరియు పునరుత్పాదక ఇంధన రంగాలలో మరింత సహకారానికి అవకాశం ఉండబోతోంది.

# బీజేపీ కొత్త అధ్యక్షుడి నియామకం ఎప్పుడు

కేంద్రమంత్రిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి జమ్మూ కాశ్మీర్‌ఎన్నికల ఇన్‌చార్జ్ బాధ్యతలతో బిజీబిజీ

పోటీలో ఎంపీలు ఈటల, డీకే అరుణ, అర్వింద్, రఘునందన్ అదే వరుసలో ఎమ్మెల్యేలతోపాటు పాత, కొత్త నేతలు కూడా....

ఎటూ తేల్చుకోలేకపోతున్న బీజేపీ కేంద్ర నాయకత్వం



హైదరాబాద్: రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడి నియామకం ఎటూ తేలలేదు. దీంతో పార్టీ నాయ కులు, కార్యకర్తల్లో స్తబ్దత నెలకొంది. కేంద్ర కేబినెట్ ఏర్పాటు, తదనంతర పరిణామాల్లో రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక తెరపైకి వచ్చి హడావిడి జరిగినా, ఆ తర్వాత మళ్లీ సద్దుమణిగింది. కేంద్రమంత్రిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డిని జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా నియమించారు. దీంతో ఆయన అటు మంత్రిగా పార్లమెంట్ సమావేశాలు, కశ్మీర్ బాధ్యతలతో బిజీగా ఉంటున్నారు. కశ్మీర్ ఎన్నికలు వచ్చే సెప్టెంబర్ నెలాఖరులోగా జరిగే అవకాశాలు ఉండటంతో అప్పటి దాకా అధ్యక్షుడి గా ఆయన రాష్ట్ర రాజకీయాలపై దృష్టి సారించే పరిస్థితులు లేవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అ యితే ఈ పదవిలో ఎవరిని నియమించాలనే దా నిపై బీజేపీ కేంద్రం నాయకత్వం ఇంకా పూర్తిస్థాయి స్పష్టత రాలేదు. దీంతో ఈ అంశం కొంతకాలం పాటు పెండింగ్‌లో పడినట్టుగానే భావించాల్సి ఉంటుందని పార్టీవర్గాలు పేర్కొంటున్నా యి. రాష్ట్రంలో అడపాదడపా యువమోర్చా, మహిళా మోర్చా ల వంటి విభాగాలు ఆయా అంశాలు, సమస్యలపై నిరసనలు, దీక్షలు వంటివి చేపడుతున్నా పెద్దనాయకులెవరూ పాల్గొనకపోవడంతో అవి పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నాయి. అ్యధ్యక్ష పదవి కోసం పలువురు ముఖ్యనేతలు పోటీపడుతున్నా, చివరకు ఎవరిని నియమిస్తారనే దానిపై స్పష్టత కొరవడింది. పార్టీలో ఉన్న ఇప్పటికే ఉన్న కొందరు ముఖ్యనేతలు, పాత, కొత్త నాయకుల మధ్య సమన్వయలేమి, కొందరు ఎంపీలు, ఎమ్మెల్యేలు పవర్‌సెంటర్లుగా మారడం వంటి కారణాలతో పార్టీనాయకత్వం రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికను వాయిదా వేస్తోందని పార్టీనాయకులు భావిస్తున్నారు. జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా పదవీకాలం ముగిసి, ఆయన్ను కూడా కేంద్ర కేబినెట్‌లోకి తీసుకున్నందున, కొత్త జాతీయ అధ్యక్షుడి నియామకం తర్వాతే రాష్ట్ర అధ్యక్షుడిని నియమించే అవకాశాలున్నాయని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు.

### కొనసాగుతున్న ఉత్కంఠ

కొత్త అధ్యక్షుడి ఎంపికపై రాష్ట్ర బీజేపీలో ఉత్కంఠ కొనసాగుతోంది. ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, అర్వింద్ ధర్మపురి, ఎం.రఘునందన్‌రావు గట్టిగా పోటీపడుతున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. కేంద్రమంత్రిగా, బీజేఎల్పీనేతగా రెడ్డి సామాజికవర్గానికి అవకాశం ఇచ్చినందున, బీసీ వర్గాల నుంచే అధ్యక్షుడిని ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే ప్రచారం సాగుతోంది. దీంతో ఈటల పేరు దాదాపుగా ఖరారై ప్రకటించాల్సిన దశలో మళ్లీ ఏవో కారణాలతో వాయిదా పడినట్టుగా ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే ఎంపీలు, ఎమ్మెల్యేల నుంచి ఒకరి ఎంపిక ఉండొచ్చునని కొందరు అభిప్రాయపడుతున్నారు. పార్టీపరంగా చూస్తే ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు చింతా సాంబమూర్తి, మాజీ ఎమ్మెల్సీ ఎరీన్.రామచంద్రరావు, టి.ఆచారి, ఎం.ధర్మారావు డా.జి. మనోహర్‌రెడ్డి, యెండల లక్ష్మీనారాయణ, దుగ్యాల ప్రదీప్‌కుమార్, కాసం వెంకటేశ్వర్లు, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఈ పదవిని ఆశిస్తున్న వారిలో ఉన్నారు. అధ్యక్ష పదవి కోసం పాత,కొత్త నాయకుల మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొనడంతో రాష్ట్ర పార్టీలోనూ విచిత్ర పరిస్థితులు ఏర్పడ్డాయి. కొంతకాలం క్రితమే పార్టీలో చేరిన వారికి కీలకమైన అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తారా అన్న చర్చ కూడా బలంగానే వినిపిస్తోంది. మరోవైపు 1951లో జనసంఘ్ కాలం, 1980లో బీజేపీగా ఏర్పడ్డాక ఇప్పటిదాకా రెండేళ్ల పాటు మాత్రమే బంగారు లక్ష్మణ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగించారు. ఇదీగాకుండా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో దళిత సామాజికవర్గాల ఆదరణను పొందలేకపోయినందున ఈసారి ఓ సీనియర్ ఎస్సీ నేతను కొత్త అధ్యక్షుడిగా నియమించడం ద్వారా ఈ వర్గాల్లోనూ పార్టీ విస్తరణకు అవకాశం ఉంటుందని ఓ వర్గం నాయకులు గట్టిగా వాదిస్తున్నారు.

# రచ్చ కాదు... చర్చ కావాలి!



కొత్త సభ కొలువు తీరిందన్న మాటే కానీ, పార్లమెంట్‌లో పాత దృశ్యాలే పునరావృతమయ్యాయి. 18వ లోక్‌సభ ఏర్పడ్డాక జరిగిన తొలి పార్లమెంట్ సమావేశాలు సభ్యుల ప్రమాణ స్వీకారం, రాష్ట్ర పతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానానికే పరిమితమయ్యాయి. కానీ, నేతలెవరు మాట్లాడుతున్నా... వెనుక నుంచి అవే అరుపులు, గందరగోళ పరిస్థితులు, రన్నింగ్ కామెంటరీలు, సభాపతితో వాగ్వాదాలు, చివరకు వాకౌట్లు తప్పలేదు. సర్వసాధారణంగా ఏకగ్రీవం గానో, లేదంటే అధికార - ప్రతిపక్షాల మధ్య పోటీతోనో జరగాల్సిన లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మూజువాణి ఓటుతో సాగింది. ఇక, ప్రతిపక్షాలకు కేటాయించాల్సిన లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని తద్భిన్నంగా గత అయిదేళ్ళుగా ఖాళీగా అట్టిపెట్టేసిన అధికార బీజేపీ, ఈసారి కూడా ఆ పదవిని వారికి వదిలిపెట్టే పెద్దమనసు చేస్తున్నట్టు లేదు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సారథిగా తన మిత్రపక్షాలకు ఆ పదవిని కట్టబెట్టాలని బీజేపీ చూస్తున్నట్టు వస్తున్న కథనాలే అందుకు నిదర్శనం. ఇక, సభానాయకుడికీ, ప్రతిపక్ష నేతకూ మధ్య పొసగని పరిస్థితి సరేసరి. వెరసి లోక్‌సభలో మంగళవారం, రాజ్యసభలో బుధవారం ముగిసిన తొలి సమావేశాలు అసంతృప్తినే మిగిల్చాయి. ఈ పాపంలో అధికార, ప్రతిపక్షాలు రెంటికీ సమాన భాగస్వామ్యం ఉంది. కొద్ది నెలలుగా పూర్తి స్థాయి ఎన్నికల ప్రచారంలో మునిగితేలిన పార్టీలు ఇప్పటికీ ఆ మానసిక స్థితి నుంచి బయట పడినట్టు లేవు. ఎన్నికల ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా పార్లమెంట్ సాక్షిగా ఇరుపక్షాలూ పరస్పరం ఎన్నికల ప్రచార తరహా ఆరోపణల పర్వం కొనసాగించడం దురదృష్టం. ప్రతిపక్ష నాయకుడిగా తొలిసారిగా బాధ్యతలు చేపట్టిన రాహుల్ గాంధీ తన ప్రథమ ప్రసంగంలోనే ప్రభుత్వంపై నిశిత విమర్శలతో దూకుడు ప్రదర్శించారు. ఇతర ప్రతిపక్ష నేతలు సైతం శక్తిమంత మైన ప్రసంగాలే చేశారు. కాబట్టి వారికి తగినంత సమయం ఇవ్వలేదన్న ప్రసక్తే లేదు. రాహుల్ ఉద్వేగభరితంగా మాట్లాడుతూ మార్కులు సంపాదించినా, సరైన గణాంకాలతో సమస్యల్ని నిర్దిష్టంగా ప్రస్తావించలేకపోయారు. అగ్నివీర్ లాంటి అంశాల్లో ఆయన లెక్కలు తప్పు చెప్పారు. మరోపక్క ప్రధాని లోక్‌సభలో మాట్లాడుతున్నంత సేపూ ప్రతిపక్షాలు నినాదాలు హోరెత్తించాయే తప్ప, హుందాతనం పాటించలేదు. రాహుల్ సైతం సభలో సభ్యుల్ని రెచ్చిపొమ్మన్నట్టు ప్రేరేపించడం సైతం ఏ మాత్రం సమర్థనీయం కాదు. రాహుల్‌ది పిల్లతనం, కాంగ్రెస్ పరాన్నజీవి లాంటి రాజకీయ విమర్శలు గుప్పించిన మోదీ కూడా తక్కువేమీ తినలేదు. ఎంతసేపటికీ పాత ఎమర్జెన్సీ గాయాన్ని గుర్తు చేసి, కాంగ్రెస్‌ను తప్పు బట్టడానికి ప్రయత్నించారు. లేదంటే గడచిన తమ పదేళ్ళ ప్రస్థానాన్ని గుణగాన సంకీర్తన చేశారు. అంతేతప్ప లోక్‌సభలో చేసిన రెండున్నర గంటల సుదీర్ఘ ప్రసంగంలో ప్రతిపక్షాలు ప్రస్తావించిన, దేశాన్ని పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కార్యాచరణ ఏమిటన్నది మాత్రం చెప్పలేదు. చెప్పాలనుకోలేదు. సంక్షుభిత మణిపుర్‌లో ఏడాదిగా ఒక్కసారైన పర్యటించని మోదీ సదరు ఈశాన్య రాష్ట్రంలో పరిస్థితులు మెరుగుపడ్డాయంటూ రాజ్యసభలో అసత్యాలాపన చేయడం మరీ విడ్డూరం. ఒక్కమాటలో... ఈసారి సొంత మెజారిటీ తగ్గి, కూటమి ప్రభుత్వం నడుపుతున్న మోదీ ఇప్పటికీ గత రెండుసార్లు తిరుగులేని మెజారిటీతో సాగిన బీజేపీ ప్రభుత్వ ఆధిపత్య ధోరణినే ప్రదర్శిస్తు న్నారు. ప్రభుత్వ పెద్దగా, అనుభవజ్ఞుడిగా ప్రతిపక్షాలను సైతం కలుపుకొని పోవాలన్న ఆలోచన చేయట్లేదు. పట్టువిడుపులు చూపట్లేదు. దాంతో ఇరుపక్షాలకూ మధ్య రాజీ కుదిరేలా కనిపించట్లేదు. అందరూ కలిసి నాటకీయ చర్యలు, వ్యాఖ్యలతో పార్లమెంట్‌ను (రణ) రంగస్థలిగా మార్చేశా రన్నది చేదు నిజం. అధికార, ప్రతిపక్ష నేతలు అంశాల వారీగా చర్చిస్తే, విభేదిస్తే ఫరవాలేదు కానీ, నిత్యం ఉప్పు నిప్పుగా ఉంటే పార్లమెంట్ నడిచేదెట్లా? మళ్ళీ జనం ముందుకు వెళ్ళడానికి మరో అయిదేళ్ళుండగా, రేపే ఎన్నికలన్నట్టు రాజకీయ విమర్శల్లో మునిగితేలితే లాభమేంటి? నీట్ పరీక్ష, నిరుద్యోగం, ఈ అయిదేళ్ళలో సాగాల్సిన నియోజక వర్గ పునర్విభజన, ఇప్పటికే చాలా ఆలస్యమైపోయిన జనగణన లాంటి అనేక తక్షణ, దీర్ఘకాలిక అంశాలు చర్చకు మిగిలే ఉన్నాయి. అలాంటి వాటిపై దృష్టి పెట్టాలి. కీలకమైన బిల్లుల ఆమోదానికి లోక్‌సభలో టీడీపీ, జేడీయూల పైన, రాజ్యసభలో బిజూ జనతాదళ్ సైతం దూరమైనందున ఇతరులపైన ఆధారపడాల్సిన మోదీ 3.0 అభిజాత్యం వదులుకోకపోతే కష్టం. ఘర్షణ, విద్వేషం మరింత పెరిగిపోవడాని కన్నా ముందే నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. దేశ శ్రేయస్సు కోసం హుందా చర్చకు తెర తీయాలి. బడ్జెట్ కోసం జూలై మూడో వారంలో పార్లమెంట్ తిరిగి సమావేశం కానుంది. అప్పుడైనా అధికార, ప్రతిపక్షాలు తమ వైఖరి మార్చుకోవాలి. ఇరుపక్షాలూ విజ్ఞతతో వ్యవహరించాలి. ప్రతిపక్ష వాదనకు చెవి ఒగ్గాల్సిన బాధ్యత పాలకులకు తప్పనిసరిగా ఉంది. అదే సమయంలో- ప్రజలిచ్చిన మెజారిటీతో గద్దెనెక్కి, చెప్పే అధికారం చేజిక్కించుకున్న పాలకుల మాటలను ప్రతిపక్షాలూ సావధానంగా విని తీరాలి. ఎవరు ఎవరిని మాట్లాడనివ్వబోమన్నా, వినిపించుకోబోమన్నా అది ప్రజాస్వామ్యం కాదు. ప్రజాక్షేమానికి అసలు పనికిరాదు. అనేక అంశాలపై పరస్పర భిన్నమైన అభిప్రాయాలు సహజంగానే ఉంటాయి. కానీ పార్లమెంట్‌లో జరగాల్సింది అర్థవంతమైన చర్చే తప్ప అనవసర రాద్ధాంతం కాదు. ప్రజాస్వామ్య దేవాలయంగా, అత్యున్నత నిర్ణాయక వేదికగా పార్లమెంట్‌కు ఉన్న ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రవర్తిస్తే అది అందరికీ నష్టం. గత పదేళ్ళుగా చట్ట సభల్లో అంతకంతకూ పెరిగిపోతున్న ఇలాంటి ప్రవర్తన ఇలాగే కొనసాగితే, మొదటికే మోసం వస్తుంది. ప్రజాసమస్యలపై చర్చించాల్సిన చట్టసభల సమావేశాలకు ప్రయోజనం లేకుండా పోతుంది.

# చింపుకున్న నాగరికం.. చిరిగిపోయిన పేదరికం



ప్రతి దేశంలో వస్త్ర సంస్కృతి చాలా ముఖ్యమైనది. పూర్వం మన పెద్దలు 'కట్టు, బొట్టు' పేర వస్త్రధారణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. కానీ నేటి మన యువత ఫ్యాషన్ రంగంలో అమెరికన్, యూరోపియన్ సంస్కృతికి ఎక్కువగా ప్రభావితమై మన స్వదేశీ వస్త్ర సాంప్రదాయానికి తిలోదకాలు ఇస్తున్నారని సాంప్రదాయవాదులు చాలా కాలంగా వాపోతున్నారు. మన దేశ సంప్రదాయాలను విస్మరించి పాశ్చాత్య సంప్రదాయాలకు దాసోహం కావడం విచారకరం. నేడు వస్త్రధారణలో చోటుచేసుకుంటున్న జుగుప్సాకరమైన మార్పుతో డబ్బున్నోడు బట్టలను ఫ్యాషన్ అంటూ చించుకుంటుండగా డబ్బు లేనోడు అవే చిరిగిన బట్టలను కుట్టి వేసుకుంటున్నారు.. ఆ రోజుల్లో ఒక మనిషి ధనవంతుడా, పేదవాడా అన్నది ఆ వ్యక్తి ధరించే బట్టలను బట్టి అంచనా వేసేవారు. కానీ ఈ రోజుల్లో 'ఫ్యాషన్' అనే వెర్రిలో అత్యధిక శాతం యువత చిరిగిన వస్త్రాలు ధరించడం వలన అది సాధ్యం కావడం లేదు.

### పేద, ధనిక అంతరాలు..

పేదవాడు ఆర్థికంగా ఎదగకపోవడానికి కారణం డబ్బు లేకపోవడమే. పేదవారికి ఏదైనా సాధించాలనే ఆలోచన, తపన, అవకాశాలు ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయడానికి పెట్టుబడి పెట్టే స్తోమత ఉండదు. కానీ ధనవంతుడి దగ్గర పెట్టుబడి పెట్టడానికి డబ్బు అందుబాటులో ఉండటంతో పెట్టుబడి పెట్టి మరింత ధనవంతుడు అవుతున్నాడు. దేశంలో ఇప్పటికీ తినడానికి తిండి లేక నిరుపేదలు అలమటిస్తున్నారు. బుక్కెడు బువ్వ కోసం పడరాని కష్టాలు పడుతున్నారు. నిరుపేదలు తిండి దొరకక పస్తులు ఉంటుండగా ధనికులు మాత్రం కడుపునిండా తిని ఎలా అరిగించుకోవాలో తెలియక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందుకే 'లేనోడు తిండికేడిస్తే. ఉన్నోడు అరగక ఏడ్చిండట' అనే నానుడి పుట్టిందేమో..! ఉన్నోడికి అన్ని ఉంటాయి లేనోడికి ఏమి ఉండవు అన్నట్టుగా విచిత్రంగా, పేదలకు అందుబాటులో లేని ప్రభుత్వ రేషన్ కార్డులు ధనికులకు లభిస్తున్నాయి, రేషన్ బియ్యం తినని వారికి రేషన్ కార్డులు ఉంటున్నాయి, నిరుపేదలకు మాత్రం రేషన్ కార్డులు పూర్తి స్థాయిలో అందలేకపోతున్నాయి. ఇది మన దేశంలో పేదలకు జరుగుతున్న అన్యాయం. ఏ ఆపద వచ్చినా నష్టపోయేది పేదలే. ఆకలితో అలమటించేది పేదలే.. నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారు.

### ధనికులు మాత్రమే ధనవంతులుగా..

భారతదేశం దశాబ్దాలుగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్నప్పటికీ, దేశంలోని పేదలు ఇంకా పేదలుగా మిగిలిపోతున్నారు. మధ్యతరగతి వారు కూడా పేదలుగా మారుతున్నారు. ధనికులు మాత్రమే ధనవంతులు అవుతున్నారు. నీతి అయోగ్ నివేదిక ప్రకారం, మన దేశంలో అత్యంత పేద రాష్ట్రమైన బిహార్‌లో 52 శాతం మంది పేదలు ఉన్నారు. ఆ రాష్ట్రంలో సగానికి పైగా జనాభా పేదరికంలో మగ్గుతున్నారు. ఆ రాష్ట్రంలో పోషకాహార లోపం ఉన్నవారి శాతం అత్యధికంగా ఉంది. ఆ తర్వాత జార?ండ్ 42.5 శాతం, యూపీ 32 .67 శాతంతో రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో 36.65 శాతం, మేఘాలయలో 32.67 శాతం పేదలు ఉన్నారు. దేశంలో అతి తక్కువ పేదరికం ఉన్న రాష్ట్రం కేరళ. ఆ రాష్ట్ర మొత్తం జనాభాలో కేవలం 0.71 శాతం మంది మాత్రమే పేదరికంలో ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో సిక్కిం ఉంది. ఆ తర్వాత తమిళనాడు. ఈ జాబితాలో తెలంగాణ 18వ స్థానంలో నిలిచింది. ఏపీ 20వ స్థానంతో కాస్త మెరుగ్గా ఉంది. శిశు మరణాల విషయంలో ఏపీలో 1.82 శాతం, తెలంగాణలో 1.38 శాతం సంభవిస్తున్నాయి.

### పేదరిక నిర్మూలన సాధ్యమేనా?

ప్రస్తుతం మన దేశంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు పేదలకంటే సంపన్నులకు ఎక్కువ అందుతున్నాయని, అందువల్లే భారతదేశంలో పేదలు పేదలుగానే మగ్గుతున్నారు. ప్రభుత్వాలు ఉచిత పథకాలంటూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదోడి నెత్తిన అధిక భారాన్ని మోపుతున్నారు. ఉచిత పథకాల్లో భాగంగా ప్రభుత్వాలు అందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని అనేక నివేదికలు చెబుతున్నాయి. పైగా ప్రజల సొమ్మును ప్రభుత్వాలు దుర్వినియోగం చేయడం వల్ల పేదరికం మరింత పెరిగే అవకాశం ఉండడమే కాక కొందరు రాజకీయ నాయకుల అవినీతి, స్వార్థ చింతన కూడా ప్రధాన కారణమవుతున్నాయని చెప్పవచ్చు. దేశంలో అవినీతి అంతమై పేదలకు సరైన మెరుగైన మౌలిక సదుపాయాలు లభించినప్పుడు మాత్రమే పేదరికం నిర్మూలించబడుతుంది.

## ఏ విచారణకైనా సిద్ధం..
# సోమిరెడ్డికి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సవాల్



నెల్లూరు జిల్లా: తనను రాజకీయంగా ఎదుర్కొనలేక తనపై వ్యక్తిగతంగా దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ లే అవుట్లు వేశారు. సోమిరెడ్డి అనుచరుడు పోలేరమ్మ ఆలయ భూములను కూడా ఆక్రమించారని.. అక్రమ అక్రమ లే అవుట్‌లపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన విచారణకు ఆదేశించారని కాకాణి తెలిపారు. "40 లే అవుట్లు ఉన్నాయని డివిజనల్ పంచాయతీ అధికారి నివేదిక ఇచ్చారు. 25 లే అవుట్లకు ల్యాండ్ కన్వర్షన్ కూడా చేయలేదని వెల్లడించారు. టీడీపీ హయాంలోనే విజిలెన్స్ విచారణ చేసి రూ.6.5 కోట్లు జరిమానా విధించారు. కానీ అప్పట్లో సోమిరెడ్డి జోక్యం చేసుకుని డబ్బు కట్టకుండా చేశారు. ఈ వ్యవహారమంతా టీడీపీ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని" కాకాణి వివరించారు. "నా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి.. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దమ్ముంటే విచారణ చేయండి. పొదలకూరులోని లేఅవుట్ దారులతో నెల రోజుల నుంచి సోమిరెడ్డి లావాదేవీలు జరుపుతున్నారు. అది కుదరకపోవడంతో నుడా అధికారుల వద్ద పోలీసులకు ఫిర్యాదు చేయించారు. నేను ఏ విచారణకైనా సిద్ధం. సోమిరెడ్డి అవినీతిపై ఆధారాలు ఇస్తాం.. విచారణ చేసే దమ్ము ప్రభుత్వానికి ఉందా?" అంటూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు.

## తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ..
# పేర్ని నాని ఆసక్తికర ట్వీట్



తాడేపల్లి: తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీపై మాజీ మంత్రి పేర్ని నాని ఆసక్తికర ట్వీట్ చేశారు. "తెలుగు న్యూస్ ఛానళ్ల బ్రేకింగ్ వార్తలు చూస్తుంటే.. నేటి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఇద్దరి డిమాండ్లు తీరాలంటే రెండు రాష్ట్రాల పునరేకీకరణే ఏకైక మార్గంగా కనిపిస్తోంది!" అంటూ ట్వీట్ చేశారు. కాగా, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అంశాలపై ఈ రోజు.. ప్రజాభవన్ వేదికగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల స్థాయిలో కీలక సమావేశం జరగనుంది. ఇరు రాష్ట్రాల్లోనూ కొత్త ప్రభుత్వాలు ఏర్పాటైన నేపథ్యంలో మరోసారి విభజన అంశాలపై చర్చలకు ఇరు రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు సిద్ధమయ్యారు. విభజన సమస్యలపై గతంలో అధికారుల స్థాయిలో దాదాపు 30 సమావేశాలు జరిగినా పెద్దగా ముందడుగు పడలేదు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తమ రాష్ట్ర ప్రయోజనాలకు పెద్ద పీఠ వేయడంతో సమస్యలు, అంశాలు పరిష్కారానికి నోచుకోలేదు. తాజా సమావేశంలో ప్రధానంగా షెడ్యూల్ 9, 10లోని సంస్థలు, వాటి ఆస్తులు, నగదు నిల్వల పంపకాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఏ రాష్ట్రంలో ఉన్న ఆస్తులు ఆ రాష్ట్రానికి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం విస్పష్టంగా ప్రకటించినప్పటికీ.. ఆంధ్రప్రదేశ్ మాత్రం అలా కుదరదని, ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు వేలకోట్లతో హైదరాబాద్‌లో ఆస్తులు ఏర్పడ్డాయని, వాటిలో వాటా కావాలని డిమాండ్ చేస్తోంది. తెలంగాణ మాత్రం తమ భూభాగంలోని స్థిరాస్తుల్లో వాటా ఇచ్చే ప్రసక్తే లేదని వాదిస్తోంది. ఇక ఆర్టీసీ బస్‌భవన్, రాష్ట్ర ఆర్థికసంస్థ, ఉన్నత విద్యా మండలి, స్పోర్ట్స్ అథారిటీ ఆస్తులు, దక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ల్యాండ్ హోల్డింగ్స్, ఉద్యోగుల పరస్పరం బదిలీ అంశాలు కూడా ప్రస్తుత భేటీలో ప్రధానంగా చర్చకు రానున్నాయి.

## అస్సాంలో ప్రజల పరిస్థితి దయనీయం..
# నిరాశ్రయులైన వంద కుటుంబాలు



గత నెల రోజులుగా అసోంలో తీవ్ర వరదల కారణంగా ప్రజల పరిస్థితి దయనీయంగా మారింది. చాలా మంది ప్రజల మౌలిక సదుపాయాలు భారీగా దెబ్బతిన్నాయి. రోడ్లు కూడా ధ్వంసమయ్యాయి. పంటలు నాశసమయ్యాయి. పశువులు కూడా భారీగా చనిపోయాయి. వరదల కారణంగా వందలాది మంది నిరాశ్రయులయ్యారు. రాష్ట్రంలో ఓ కుటుంబం పరిస్థితి ఇలా ఉంది. అస్సాం రాష్ట్రానికి చెందిన జుబ్బర్ అలీ (39) తన ఇద్దరు కుమార్తెలు, భార్య, అనారోగ్యంతో ఉన్న తల్లితో సహా అస్సాంలోని బార్‌పేట జిల్లాలో నివసిస్తున్నారు. వరదలు, నది కోత కారణంగా వారి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ప్రస్తుతం వారు నది కట్టపై ఆశ్రయం పొందుతున్నారు. నెల రోజుల క్రితమే జుబ్బార్, అతని కుటుంబం శాశ్వత ఇంట్లో నివసించారు. అయితే.. అతని ఇల్లు బ్రహ్మపుత్ర నది తెగి.. వరద నీరు అతడి కుటుంబాన్ని నిరాశ్రయులను చేసింది. వారి ఇళ్లు మునిగి పోయాక వాళ్లు ఓ గ్రామస్థుని ఇంట్లో తలదాచుకున్నారు. కానీ ఆ వరద నీరు ఆ ఇంటిని కూడా ముంచేసింది. దీంతో ఆ ఇరు కుటుంబాలు ఇప్పుడు బార్‌పేట జిల్లాలోని చెంగా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రౌమారి పత్తర్ ప్రాంతంలో కట్టపై తాత్కాలిక టెంట్ వేసుకుని నివసిస్తున్నారు. 1-2 నెలల్లోనే సుమారు 100 కుటుంబాలు కోతకు గురై ఇళ్లు కోల్పోయాయని, ప్రస్తుతం సహాయక శిబిరాల్లో లేదా ఇతర సురక్షిత ప్రదేశాల్లో నివసిస్తున్నారని జుబ్బర్ అలీ తెలిపారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

## ఈ నెల 22 నుంచి ఆగస్టు 12 వరకు
# పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు



న్యూఢిల్లీ: కేంద్రంలో ఎన్డీయే 3.0 ప్రభుత్వం వచ్చాక మొదటిసారిగా పూర్తి స్థాయి పార్లమెంటు సమావేశాలు నిర్వహించనున్నారు. జులై 22 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. బడ్జెట్ సమావేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగనున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. నిర్మలా సీతారామన్ తాజాగా ఆర్బీఐ గవర్నర్ తో సమావేశమయ్యారు. బడ్జెట్ కేటాయింపుల అంశంపై చర్చించారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది ఏడోసారి. ఈసారి ఏపీలో ఎన్డీయే కూటమి పార్టీలు అధికారంలో ఉండడంతో, రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయన్నది ఆసక్తి కలిగిస్తోంది.

# చట్టాలు మారినా, పోలీసుల తీరు మారితేనే సత్ఫలితాలు..!




ఐపీసీ, సీఆర్పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించింది. వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియంను జూలై ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకువచ్చింది. వీటిలో వివిధ సెక్షన్లనూ, శిక్షలనూ మార్చారు. వీటి ద్వారా సత్ఫలితాలు అందాలంటే ముందుగా పోలీసుల పనితీరు మారాల్సిన అవసరమున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ కొత్త చట్టాలు పోలీసులకు కాస్త 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చాయనే అభిప్రాయం ఉండగా.. వీటిని సద్వినియోగం చేసుకొని నేర నియంత్రణతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాస్త అదుపు తప్పిందనే చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా పోలీసులే నిందితులుగా మారుతుండడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరమున్నది.

### సమాజ హితం కోసం ఉపయోగిస్తే..

కొత్త చట్టాల్లో పోలీసులకు కొన్ని ఎక్కువ అధికారాలను ఇచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ఏకంగా 14 రోజుల పాటు పోలీసు అధికారి ప్రాథమిక దర్యాప్తు చేయవచ్చు. ఇంకా వివిధ రకాల పవర్స్ వారికి ఇచ్చారు. దీనిపై అనేక విమర్శలు వస్తున్నాయి. అయితే డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పోలీసులు సమాజహితం కోసం ఇలాంటి అధికారాలను ఉపయోగిస్తే ఎంతో మేలు జరిగే అవకాశముంటుంది. దీనికి తోడు కొన్ని చట్టాల్లో మార్పులు చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అప్పగించింది. ఈ చట్టాలను సమీక్షించి ప్రజలకు మంచి జరిగేలా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

### పెరిగిన నేరాలు..

గత ఆరు నెలలుగా రాష్ట్రంలో నేరాలు పెరిగాయని గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. ఒక్క జూన్ నెలలోనే 26 హత్యలు జరగడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. వీటికి తోడు హైదరాబాద్‌లో థార్, చుడీదార్, భవారియా గ్యాంగులు యథేచ్ఛగా దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగులు చేస్తున్నా వాటిని నిలువరించడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందనే చర్చ జరుగుతున్నది. ఇంకా సైబర్ నేరాలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు రూ. కోట్లలోనే సొమ్మును దోచుకుంటున్నారు. వీటికి తోడు వైట్‌కాలర్ మోసాలు, రియల్ ఎస్టేట్, చీటీల మోసాలు సాధారణం అయిపోయాయి.

### పోలీసులపైనే కేసులతో ఆందోళన

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులపైనే కేసులు నమోదవుతుండడం ఆందోళనకు గురి చేస్తున్నది. ఈ ఏడాది ఏసీబీ అధికారులు దాదాపు 20 మంది పోలీసులపై కేసులు నమోదు చేశారు. లంచాలు తీసుకుంటూ పలువురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఖాకీలు మహిళలపై లైంగిక దాడి చేసిన ఘటనలు సైతం వెలుగుచూశాయి. వివిధ కారణాలతో 30 మందికి పైగా సీఐలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. పలువురిని అటాచ్ చేశారు. దీనికి రెట్టింపుగా రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా పోలీసు వ్యవస్థలో కీలకమైన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ వ్యవస్థలను హ్యాకర్లు హ్యాక్ చేయడం సంచలనం సృష్టించింది. సివిల్ వివాదాలు, సెటిల్మెంట్లలో సైతం పోలీసులు తలదూర్చడం ఆందోళన కలిగిస్తున్నది.

### సమాజహితంగా ఆలోచిస్తేనే ప్రయోజనం..

దీనికంటే ముందు రాష్ట్రానికి హోం మినిస్టర్‌ను నియమించాలనే అభిప్రాయం కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరమేర్పడింది. పోలీసు శాఖపై ప్రత్యేక దృష్టి సారించి ప్రక్షాళన చేయాలనే డిమాండ్ కూడా ఉన్నది. వివిధ రకాల ఆరోపణలు ఉన్న పోలీసులను తప్పించి.. వారి స్థానంలో సత్ప్రవర్తన కలిగిన అధికారులను నియమించాల్సిన అవసరమున్నది. పోలీసు శాఖలో రాజకీయ జోక్యాన్ని నివారించి, చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేసి శాంతిభద్రతలను పరిరక్షించగలిగితేనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనించే అవకాశమున్నది.

# నమ్మకం కనుమరుగవుతున్న బంధాలు



మనకి గతంలో ఎదురైన చేదు అనుభవాలను విస్మరించి, ఆ అనుభవాలకు కారణమైన వారిని క్షమిస్తూ, వారిని ప్రేమిస్తూ స్నేహపూర్వక ధోరణితో మెలగడం సులభమా? షరతులు లేని మానవ సంబంధాలకి, ప్రేమ, స్నేహం ఆలవాలమై నిలిచినప్పుడు, నమ్మకం ప్రతిపాదక అయితే సాధ్యం. నమ్మకానికి తూట్లు పడితే, మానవ సంబంధాలు కృత్రిమ మనుష్య సంబంధాలుగా అవసరాల ప్రాతిపదికన మనుగడ సాగిస్తాయి. కళ్లలో కళ్లు పెట్టి చూసే అవకాశం తక్కువగా ఉన్న ఈ రోజుల్లో, రాసే మాటలు, చెప్పే ఊసులు ఆధారంగానే మనుషుల మధ్య సంబంధాలు ఏర్పడుతున్నాయి. వాటి పటిష్టత కూడా మారే పరస్పర అవసరాలకు అనుగుణంగా మారుతున్నాయి. చేతిలో చేయి వేసి, కళ్లలో కళ్లు పెట్టి చేసే వాగ్దానాలు కలకాలం నిలిచే ఫెవికాల్ బంధాలుగా ఉండేవి. ప్రస్తుతం అంతర్జాల జనిత, అవసరాల ఆధారిత సంబంధాలు ఎక్కువగా విరాజిల్లుతున్నాయి. మరో కోణంలో చూస్తే, జొమాటో, స్విగ్గీ లాంటి ఆహార రవాణా వ్యవస్థలు అమ్మనీ, ఆలినీ, వారు పెట్టె కమ్మటి ఆత్మీయతతో కూడిన భోజనాన్ని కనుమరుగయ్యేలా చేస్తున్నాయి. నా చిన్నప్పుడు కుక్కలంటే భయంగా ఉండేది. కుక్కలంటే నాకు ఉండే భయానికి కారణం మా ఇంటి పక్కన ఉండే మా బంధువుల కుక్కలే. వాళ్లకి కుక్కలంటే చాలా ఇష్టం. కానీ పాలన చేసే విధం తెలియదు. నాకు తెలిసి,వారు తెచ్చుకున్న ఒక పది కుక్కలు, వచ్చిన కొద్ది కాలంలోనే చనిపోయాయి. ఎందుకు చనిపోతున్నాయో తెలియక, వాళ్లు పెడుతున్న తిండి కుక్కలకి సరిపడదని తెలియక, తెలుసుకునే ప్రయత్నం చేయక, వాళ్ల కుటుంబానికి ఏదో శాపం ఉందని నమ్మి ఉపశమనం పొందేవారు. నాకూ మా పక్క వాళ్లకీ రక్త సంబంధంతో పాటు కుక్క సంబంధం కూడా ఉండేది. వాళ్ల ఇంటికి వెళ్ళినప్పుడలా అప్పుడు ఉన్న కుక్కలు నా బక్క పిక్క మీద గురిచూసి పట్టుకునేవి. నేను పారిపోతూంటే వచ్చి కనీసం పిక్కలు కరిచేవి. అవి విద్వేషంతో వెంటపడుతున్నాయని అనుకునేవాడిని, కానీ, పిడికెడు తిండి, ఇసుమంత ప్రేమ కోసం నన్ను వేడుకుంటున్నాయని తెలియలేదు. కారణం, నేను ఎప్పుడూ ఆ కుక్కల కళ్లలోకి చూడలేదు. పెంపుడు కుక్కల గురించి అప్పటికి నాకు తెలిసినదల్లా నేను విన్నది, నేను నమ్మినది మాత్రమే. అవి మనం తినగా మిగిలిన ఎంగిలి మెతుకుల కోసం వేచి, తిని మన కాళ్ల దగర పడి ఉండే జంతువులు అని. ఆ అభిప్రాయం మా ఇంటికి కుక్క వచ్చాక పూర్తిగా మారిపోయింది. మా అమ్మాయికి కుక్కలంటే ఇష్టం. ఏదో ఒక బలహీన సమయంలో కుక్కని తెచ్చి ఇస్తానని వాగ్దానం చేసి, పేరులో కృష్ణుడు ఉన్నా, రాముడిలా పేరు పొందాలన్న ఆకాంక్షతో కావచ్చు ఒకానొక నాడు 70 మైళ్లు ప్రయాణం చేసి జాక్ అనే కుక్కని కొనుక్కుని, ఇంటికి వెళ్లే మార్గంలో లక్కీ అనే పేరు పెట్టి ఇంటికి తీసుకువెళ్లాము. నాకు అప్పటికీ కుక్కలంటే భయం, ఏవగింపు. కానీ లక్కీ నాకు దగ్గర అవడానికి అహర్నిశలూ అలమటించేవాడు. నా వృత్తి రీత్యా వేరే ఊళ్లో ఉండి వెనక్కి వచ్చినప్పుడు వాడు చూపించే ప్రేమ, వాడి కళ్లలో కనిపించే ఆనందం మరిచిపోవాలన్నా సాధ్యం కాదు. ఎట్టకేలకు, నా భయాన్ని పోగొట్టి, దరిచేరి, నన్ను విడవకుండా చివరివరకూ జీవించిన కుక్క, లక్కీ, నాకు చెప్పిన పాఠాలు సుదర్శన మార్గ ద్వారాలకి అందించిన ఆలోచనల బాటలు.

# పాలకుల్లో అంతఃకరణ శుద్ధి ఉందా



ప్రముఖ హీరో మహేష్ బాబు భరత్ అనే నేను సినిమాలో 'శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసము, విధేయత చూపుతానని భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడుతానని, నేను రాష్ట్ర ముఖ్యమంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంత:కరణ శుద్ధితో నిర్వహిస్తానని, భయంగాని, పక్షపాతంగాని, రాగద్వేషాలు గాని లేకుండా రాజ్యాంగాన్ని , శాసనాలను అనుసరించి ప్రజలందరికీ న్యాయం చేకూరుస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను' అని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తాడు.

ఆ సినిమా అంతా కూడా ఈ ప్రమాణానికి అనుగుణంగా పాలన చేయాలనే తపనతో చివరివరకు పోరాటం చేస్తూనే ఉంటాడు. మనమందరం ఈ సినిమా చూసినంత సేపు, చూసిన తరువాత హీరో చేసే పనికి సపోర్ట్ చేస్తాము. మనదేశంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు కూడా ఈ ప్రమాణాన్ని తమ రాష్ట్రంలో గవర్నర్ ఎదుట లేదా కేంద్రంలో రాష్ట్రపతి ఎదుట చేయడం గత 75 సంవత్సరాల నుండి చూస్తూనే ఉన్నాము. ఈ ప్రమాణాన్ని ఎంతమంది రాష్ట్ర, కేంద్ర మంత్రులు గుర్తుంచుకొని పాలన చేస్తున్నారు భారతదేశమును సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగంగా నిర్మించుకోవడానికి ఈ పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోను, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చుటకు వారందరిలో వ్యక్తి గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి 1949 నవంబర్ 26వ తేదిన మన రాజ్యాంగ పరిషత్‌లో ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకున్నాం అని మన రాజ్యాంగ పీఠికలో చెప్పుకున్నాము. 1949 నవంబర్ 26 వతేదిన రాజ్యాంగాన్ని భారత అసెంబ్లీ ఆమోదిస్తే, 1950 జనవరి 26న మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ప్రజలు పాలకులు రాజ్యాంగానికి లోబడే నడుచుకోవాల్సి ఉంటుందని తీర్మానించింది. మరి ఎంతమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు ఈ పీఠిక గురించి తెలుసుకొని పాలిస్తున్నారు.

ప్రజలకు ఉచిత వైద్యం అందించినప్పుడే..

మనదేశంలో చాలా ప్రభుత్వ హాస్పిటల్స్‌ను కష్టపడి కొత్తగా నిర్మించుకుంటున్నాము. కానీ దాని నిర్వహణలో జాప్యం చేస్తున్నారు. ఆర్థికశాఖ సానుకూల దృక్పథం లేక నిధులు రిలీజ్ చేయరు. ఒక నిరుపేద అనారోగ్యంతో ప్రభుత్వ దవాఖానకు వెళ్లినప్పుడు అతనికి ఉచితంగా వైద్యం అందాలి. పూర్తి ఆరోగ్యంతో అతను తిరిగి వెళితే అతనిలో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుంది. కానీ ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులు ఎంత ఘోరంగా ఉంటున్నాయో మనకు తెలుసు. ఒక మంచి నాయకుడు కనుక వైద్య శాఖ మంత్రిగా ఉంటే చక్కటి ఆరోగ్యం ప్రజలకు ఇవ్వవచ్చు. ఏటా ప్రభుత్వం కన్నా తక్కువ ఖర్చు పెడుతున్న ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా చక్కటి వైద్యం అందుతున్న విషయం మనం గమనించాలి. ఒప్పుకోవాలి. మనం సిగ్గుపడాలి. అందుకే అనుభవం, నిజాయితీ గల ఒక డాక్టర్‌ను వైద్య శాఖామంత్రిగా నియమించాలి. నిధులు కేటాయించాలి. నిజమైన నిరుపేదలకే వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అందాలి. ఆర్థిక స్థోమత కలవారు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలి. మీరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే పేదవాడికి అన్యాయం జరుగుతుంది. గత నెల శ్రీ యం. పద్మనాభరెడ్డి, అధ్యక్షులు, ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో గాంధీ హాస్పిటల్‌కు వెళ్ళడం జరిగింది. అక్కడ ప్రైవేట్ మెడికల్ షాపులలో రోగులు మందులు కొనడం చూసి విస్తుపోయాం. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉచితంగా ఇవ్వడం లేదని గాంధీ హాస్పటల్ ఆవరణలో ఉన్న ప్రైవేటు మెడికల్ షాపులలో కొంటున్నారు. ప్రభుత్వం వారు అన్ని మందులు ఉచితంగా ఇచ్చి నిజమైన వైద్యం అందించినప్పుడే మంత్రి తన కర్తవ్యాన్ని శ్రద్ధతో, అంత:కరణ శుద్ధితో నిర్వహించినట్లు.

పదవే ధ్యేయంగా..

మన దేశంలో ప్రజల పన్నులతో మంత్రులు విలాసవంతమైన క్వార్టర్లలో మంచి రవాణా సదుపాయాలు, అన్ని సౌకర్యాలు సమకూర్చినప్పటికీ సామాన్యుడిని కలవడానికి అనుమతి ఇవ్వరు? అతని గోడు ఎందుకు వినిపించుకోరు? ఎప్పుడైతే మంత్రులు సామాన్యులందరినీ కలిసి వారి సమస్యలను విని సోదరభావముతో పరిష్కరించినప్పుడే మన రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం ఉన్నట్లు లెక్క. పదవే ధ్యేయంగా అడ్డదారులు వెతుక్కుంటూ మంత్రి పదవి కొరకు, పార్టీల టిక్కెట్ల కొరకు పార్టీలు మారుతూ ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఖర్చు పెట్టి, ప్రజలను మభ్యపెట్టి, ఆశపెట్టి అంతుపట్టని వాగ్దానాలు చేసి గెలిచి ఏం చేస్తావు? ఏమీ చేయలేవు. త్రికరణ శుద్ధిగా మనసా వాచా కర్మణా తీరుగా ఉన్నప్పుడే రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపినట్లు అవుతుంది.

పదవిలో ఉన్నంత వరకూ..

రాజకీయాల్లో ఒక మంచి పునాది లేకుండా ముఖ్యమంత్రి సీటులో కూర్చుంటే ప్రతిరోజు శాసనసభ్యులను బుజ్జగించాల్సిందే, నిరంతరం భయంతోనే పరిపాలన సాగుతుంది. వారికి ప్రమాణం ప్రకారం ఎటువంటి భయం గాని, పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని లేకుండా పరిపాలన చేయడం కష్టము. అందుకే పదవే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చి అబాసుపాలు కాకండి. మంచి విలువలతో రాజకీయాల్లోకి వచ్చి సేవలు చేసి ప్రజాదరణ పొందండి. ప్రజలు రాజనీతజ్ఞుడని గుర్తుపెట్టుకుంటారు. రాజకీయనాయకుడని కాదు. ఒక సర్వే, 18వ లోక్‌సభ ఎన్నికలలో 93% మంది కోటీశ్వరులు ఎంపీలుగా గెలిచారని తెలియజేసింది. అందులో వ్యాపారులు కూడా ఉన్నారు. ప్రజా ప్రతినిధులు మీ పదవిలో ఉన్నంత కాలం మీ వ్యాపారాలు, స్వంతపనులని పక్కన పెట్టి ప్రజల సమస్యలను తెలుసుకొని కొత్త సంస్కరణలు చేసి ప్రజలందరికీ న్యాయం చేయండి. అప్పుడే మీ గెలుపు సార్థకమవుతుంది. సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు సమాజం కొరకు ఏమీ ఆశించకుండా ఎంతో పనిచేస్తున్నారు. ప్రభుత్వాల నుండి అన్ని సౌకర్యాలు, సదుపాయాలు, జీతభత్యాలు పొందుతున్న మీరు పదవిలో ఉన్నంత కాలం నిస్వార్థంగా పని చేయాలి.